ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003.
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఉదయం * *

Regd. A-309.

సంపుటి: 3 సంచిక 119 * సికిందరాబాద్ 1-2-1963 శుక్రవారం * 6 పేజీలు 7 నయా పైసలు

పాదాల వైశాల్యాన్నిబట్టి తెలివితేటలు

టోక్యో, జనవరి 31 (పి. టి. ఐ)

పాదాలు పెద్దవని ఎవరూ ఆందోళన చెందనవసరంలేదు టోక్యోకుచెందిన వ్యాయామశాస్త్ర అధ్యాపకుని అభిప్రాయం ప్రకారం "పెద్ద పాదాలుకల వ్యక్తులకు ఎక్కువ తెలివితేటలు ఉంటాయి" 41 మంది విద్యార్థులను సర్వేచేసి ఆయన ఈ విషయం నిర్ధారణచేశారు.

ప్రతిఒక్కరు కోరునది...
గవర్నర్ బీడీ బీడీలు
ఉత్కృష్టమైన రైత్పే స్టేషన్ కోట్లలోను దొరుకును
Manufacturers:- GOVERNOR BEEDI FACTORY, MADRAS 12.
DISTRIBUTORS:- S.K.బాక్సా. 54, సుభాష్‌రోడ్డు సికందరాబాద్ (A.P.)

కొలంబో ప్రతిపాదనలను యథాతథంగా అంగీకరిస్తే తప్ప చైనాతో చర్చలు అసంభవం

డాక్టర్ సుబాంద్రియోకు ప్రధాని నెహ్రూ స్పష్టంగా తెలియచేసినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 31 (యు. ఎన్. ఐ.)

కొలంబో ప్రతిపాదనలను చైనా యథాతథంగా ఆమోదిస్తే తప్ప ఇండియా చైనాతో సంప్రదింపులు ప్రారంభించడానికి ఎట్టి పరిస్థితిలోను అంగీకరించదని ప్రధాని నెహ్రూ ఇండొనీషియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియోకు తెలియపరచినట్టు భావించబడుతున్నది.

నిన్న సుహృద్భావపూర్వక వాతావరణంలో జరిగినట్టు తెల్పబడిన సమావేశంలో డాక్టర్ సుబాంద్రియోతో జరిపిన చర్చల సందర్భంలో ప్రధాని ఈ విషయాన్ని తెలియపరచారట

కొలంబో సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులలో ఒకరైన డాక్టర్ సుబాంద్రియోకు భారత-చైనా దేశాల మధ్య సంప్రదింపులు ప్రారంభించ జేయడానికి హృదయపూర్వకంగా కృషి జరుపుతున్నందుకు ధన్యవాదాలు అర్పిస్తూనే శ్రీ నెహ్రూ కొలంబో ప్రతిపాదనలు, వాటిపై ఇవ్వబడిన స్పష్టీకరణల ప్రాతిపదికపైనే ఇండియా చైనాతో సంప్రదింపులు ప్రారంభించడానికి అంగీకరించ గలదని స్పష్టం చేశారట.

ఇండియా అవలంబించిన వైఖరి పట్ల సుబాంద్రియో తన సంతృప్తిని ప్రకటిస్తూ చైనాకూడాకొలంబో ప్రతిపాదనలను యథాతథంగా అంగీకరించగలదని తన ఆశాభావాన్ని వెల్లడించినట్టు ఇండొనీషియా, ఇండియా అభిజ్ఞ వర్గాల వారితోగట్టా.

సుబాంద్రియో ఢిల్లీకి వచ్చినపుడు ఉభయ దేశాల మధ్య త్వరితంగా ముఖాముఖిచర్చలు ప్రారంభంకావాలనీ స్పష్టీకరణ లేమైనాకావలసిఉంటే సమావేశ సందర్భంలో తెల్పుకొనవచ్చునన్న అభిప్రాయంతో ఉన్నట్టు విదిత మైనది.

కాని, శ్రీ నెహ్రూతో సంభాషించిన తరువాత తమదేశ ప్రతిష్ఠకు భంగకరంకాని విధంగా శాంతియుత పరిష్కారానికి రావడానికి ఇండియా చిత్తశుద్ధితో ప్రవర్తిస్తున్నదని ఆయనకు విశ్వాసం కలిగినట్టు తెలుస్తున్నది.

సుబాంద్రియో చౌఎన్-లై దగ్గరి నుండి తెచ్చిన మౌఖిక సందేశంలో కొత్త అంశమేదీలేదని అభిజ్ఞ వర్గాల వారంటున్నారు.

1959 నవంబర్ 7 అధిన ప్రాంత ప్రతిపాదికంపై ఇంకా వెనక్కు చైనా సేనలు ఉపసంహరించుకొంటూ చైనా ఏక పక్షంగా తీసుకున్న చర్యను ఇండియా గుర్తించాలనీ అంగీకారం తెలుపాలన్నదే చౌఎన్-లై సుబాంద్రియో ద్వారా పంపిన మౌఖిక సందేశం.

విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూతో నేడు ఉదయం [illegible] సుబాంద్రియో [illegible] ఉదయమే పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో పాల్గొంటారు. శనివారంనాడు ఇక్కడి నుండి జకార్తాకు బయల్దేరి వెళుతారు.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి సహాయాధికారి శ్రీ సి. వి. నరసింహన్ పశ్చిమ ఇరియన్ పరిస్థితి విషయమై చర్చించడానికి ఇండొనీషియాకు వస్తున్నారు. కాబట్టి సుబాంద్రియో భారత దేశ పర్యటన కార్యక్రమాన్ని తగ్గించుకొని స్వదేశానికి తిరిగి వెళ్ళిపోవలసి వచ్చిందని ఇండొనీషియా రాయబార కార్యాలయం ప్రకటించింది:

పశ్చిమ ఇరియన్ పరిపాలనను ఇండొనీషియా ప్రభుత్వం చేకొనే విషయాన్ని గురించి చర్చించడాని కిశ్రీ నరసింహన్ జకార్తాకు వెళుతున్నారు.

చవాన్‌తో పశ్చిమ రాజ్యాలసైనిక నిపుణుల సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 31 (పి.టి.ఐ.)

మూడుదేశాల సైనికదళ సంయుక్త సంఘ నాయకులు రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను నేటిమధ్యాహ్నం కలుసుకొన్నారు.

వైమానిక దళాధిపతిఎయిర్ మార్షల్ ఎ. యం. ఇంజనీర్ సుకూడా తరువాత వారు కలుసుకొన్నారు.

మక్ మహాన్ రేఖకుఉత్తర ప్రాంతంలో భారీఎత్తున చైనీస్ సేనల కేంద్రీకరణ

ఈస్ట్‌పూర్, జనవరి 31 (పి. టి ఐ.)

మక్ మహాన్ రేఖకు ఉత్తరంగా టిబెట్‌లోని బమ్లా సమీపంలో చైనీయులు కొత్తగా ఒక సైనిక స్థావరాన్ని నెలకొల్పుతున్నట్టు తవాంగ్ నుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

బమ్లాకు ఉత్తర దిశలో పన్నెండు మైళ్ళదూరాన ఉన్న బో వద్ద ఈ కొత్త స్థావర నిర్మాణం జరుగుతున్నది.

తవాంగ్ నుంచి ఉపసంహరించుకొన్న సేనలను బమ్లాకు 40 మైళ్ళ దూరంలోని పనాద్ జాంగ్ వద్ద చైనీస్ సమీక్షకు చేశారు.

నేఫాలోని సియాంగ్, సుబాన్సిరి డివిజన్లలో మక్ మహాన్ రేఖకు ఉత్తర ప్రాంతంలో చైనీస్ భారీఎత్తున సేనలను సమీకరిస్తున్నట్టు తెలుస్తున్నది.

జనవరి 30వ తేదీన దేశవ్యాప్తంగా మృతవీరుల స్మారకదినం జరిగిన సందర్భంలో భారత రాజధానినగరంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ మహాత్ముని సమాధిపై పుష్పగుచ్ఛాన్ని ఉంచినప్పటి దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వాలకు నూతన ఆదాయ మార్గాల అన్వేషణ

ఫిబ్రవరి 5న శ్రీ మొరార్జీతో ఆర్థిక మంత్రుల సమావేశం ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 31 (పి టి. ఐ)

ఆగామి ఆర్థిక సంవత్సరం (63-64)లో రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయమార్గాలను అభివృద్ధి పరచే విషయమై ఆలోచించడానికి వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు కేంద్ర ఆర్థికమంత్రి సమక్షంలో ఫిబ్రవరి 5న ఇక్కడ సమావేశ మవుతున్నారు.

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయిరాష్ట్రాల ఆర్థిక మంత్రులను జనవరి 18వ తేదీన కలుసుకున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలు తమ ఆదాయ మార్గాలను అభివృద్ధి పరచుకునే విషయం ఆయన జనవరి 18నాటి సమావేశంలో నొక్కిచెప్పారు.

ఏయే మార్గాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాలను అభివృద్ధి పరచుకొనవచ్చునో రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక మంత్రులు కేంద్ర ఆర్థిక మంత్రితో చర్చిస్తారు.

అవిభక్త మదరాసు రాష్ట్రానికి ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి "శామథేమవు"గా అభివర్ణిస్తూ సూచించిన అమ్మకం పన్ను రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రధాన ఆదాయ మార్గంగా గలదని భావించబడుతున్నది.

నీటిపారుదల సౌకర్యాల మెరుగుదల, వ్యవసాయోత్పత్తులకు మంచిధరలగిట్టుబాటు దృష్ట్యా భూమ్యాదాయంపన్ను విధింపుద్వారా కూడ రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాలను పెంచుకోవచ్చునని కూడా అనుకొంటున్నారు.

ప్రణాళిక నిర్వహణకై అవసరమైనంత మేరకు రాష్ట్రప్రభుత్వాలు ఆదాయ మార్గాలను అభివృద్ధి పరచలేదని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. ఆదాయాన్ని పెంచుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అనేకమార్గాలున్నాయని కూడా కేంద్రం అభిప్రాయం.

రక్షణనిధికి సిడ్నీలో విరాళాల సేకరణ

న్యూఢిల్లీ, జనవరి 31 (పి.టి.ఐ.)

భారత జాతీయ రక్షణనిధికి విరాళాలను యిచ్చి తోడ్పడాల్సిందని ఆస్ట్రేలియా ప్రజలకు సిడ్నీ మేయర్ నేడు టౌన్ హాలులో జరిగిన సమావేశంలో విజ్ఞప్తి చేసినట్టు ఇక్కడకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

మన విజయసాధన సంకల్పమే మనకు శ్రీరామరక్ష

నెహ్రూతో చర్చలు జరిపి టాల్బోట్ కరాచీ పయనం

న్యూఢిల్లీ జనవరి 31 (పి.టి.ఐ.)

ప్రధాని నెహ్రూ విదేశాంగశాఖ సీనియర్ అధికారులతో చర్చలు పూర్తి చేసుకొని అమెరికా విదేశాంగశాఖ సహాయ కార్యదర్శి ఫిలిప్స్ టాల్బోట్ నేడిక్కడినుంచి కరాచీ వెళ్ళారు.

టాల్బోట్ రేపు అధ్యక్షుడు అయూబ్‌తో చర్చలు జరుపగలరని భావిస్తున్నారు.

డాక్టరు సుశీలానయ్యర్ నేడే నగరానికి రాక

హైదరాబాదు జనవరి 31

కేంద్ర ఆరోగ్యమంత్రిణి డాక్టరు సుశీలానయ్యర్ రేపు ఉదయం న్యూఢిల్లీనుండి హైదరాబాదుకు వస్తారు.

రవీంద్రభారతిలో ఉదయం గం॥ 10-30 నిం॥లకు జరిగే అఖిలభారత శిశువైద్యుల మహాసభకు ఆమె ప్రారంభోత్సవంచేస. అదేరోజు సాయింత్రం తిరిగి న్యూఢిల్లీకి బయలుదేరి వెళుతారు.

కాంగ్రెసు అధ్యక్షుని రాకసందర్భంలో నగరంలో మహాసభ

హైదరాబాదు జనవరి 31 ఎ.ఎన్.ఐ.

ఫిబ్రవరి 2 వ తేదీ సాయంకాలం 5-30 గంటలకు నగరశాఖాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రణాపగిరి కోటలో జరిగే మహారంగసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరంసంజీవయ్య "కొలంబో ప్రతిపాదనలు" పై ఉపన్యసిస్తారు. పి.సి.సి అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య అధ్యక్షత వహిస్తారు.

కాశ్మీర్ విభజనకు అమెరికా పథకం

భారత-పాక్ చర్చలువిఫలమైతేప్రతిపాదించడం జరగగలదని 'న్యూయార్క్ టైమ్స్' కథనం

వాషింగ్‌టన్, జనవరి 31 (యు ఎన్. ఐ. డి పి. ఎ)

భారత-పాకిస్తాన్ సంప్రదింపులు ఫలించని పక్షంలో కాశ్మీర్‌ను విభజించడానికి అమెరికా ప్రతిపాదనలను ప్రవేశపెట్టడానికి సన్నాహాలు జరుపుతున్నట్టు "న్యూయార్క్ టైమ్స్" పత్రిక నేడు వెల్లడించినది.

ఆ పత్రిక కథనం ప్రకారం ఈ విషయాన్ని గురించి అమెరికా బ్రిటిష్ ప్రభుత్వంతో ఇదివరకే సంప్రదించినది. సమయం వచ్చినప్పుడు బ్రిటిష్ అమెరికాలు కలిసి సంయుక్తంగా ఆ ప్రతిపాదనలను తేవడం సాధ్యమని ఆ పత్రిక వ్రాసినది.

ఆ ప్రతిపాదనలను ఎప్పుడు తెస్తారు, ఎలా తెస్తారు, దానిలో అంశాలెలా ఉంటాయనేవిషయం ఇంకా ఒక రూపానికి రాలేదు. అయితే ఇవన్నీ భారత, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న సంప్రదింపుల ఫలితాలపై ఆధారపడి ఉంటాయనికూడా ఆ పత్రిక వ్రాసినది

కాంగోలో 127 మంది సమితి సైనికుల మృతి

వారిలో 20 మంది భారతీయులు ఉన్నట్టు సమితి ప్రకటన

ఐక్యరాజ్యసమితి, జనవరి 31

కాంగోలో వున్న ఐక్యరాజ్యసమితి దళంలో మొత్తం 127 మంది మరణించినట్లు నేడిక్కడ ప్రకటించారు. మృతి చెందిన వారిలో 20 మంది భారతీయులు కూడా వున్నారు. అన్ని దేశాలకన్న ఘనాకు చెందిన సైనికులలో ఎక్కువ మంది (42 గురు) మరణించారు. మృతి చెందినవారి సంఖ్య ఇలావుంది ఐర్లాండు 18 మంది ఇటలీ 14 ఇథోపియా 13 స్వీడెన్ 9 మంది మరణించారు. 3 గురు నైజీరియను 3 గురు ట్యునీషియన్లు 2మూడానియులు ఇండోనీషియా, మలయా, మొరాకోదళాలకు చెందిన వారిలో ఒక్కొక్కరు మృతిచెందారు

కాంగోలో గైకొనవలసిన సైనిక చర్య ముగిసినట్లే భావించవచ్చనీ, అయితే అక్కడ ఈ దళాలు చేయవలసిన పనులు ఇంకా వున్నాయని ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న పత్రికా గోష్ఠిలో చెప్పారు.

చైనా సైనికులచే మోంపా బాలుని అపహరణ

తేజ్‌పూర్, జనవరి 31

ఇటీవల తవాంగ్ ప్రాంతం నుండి చైనా సేనలు ఉపసంహరించినప్పుడు, అక్కడికి రెండు మైళ్ల దూరంలోవున్న గ్రామంనుండి ఒక మోంపా బాలుని వారు అపహరించి పెకింగ్‌కు పంపినట్లు ఇక్కడికి అందిన వార్తవల్ల తెలుస్తున్నది

తవాంగ్‌ను స్వాధీనం చేసుకున్న మూడు నెలల కాలంలో చైనా సేనలు దాదాపు పది మంది మోంపాలను చంపివేసినట్లు తెలుసున్నది

దురాక్రమణ చాయనితో పహారా దళానికి తిరస్కృతి తెల్పినందున వారిని కాల్చివేసారు.

చైనా దాడి సందర్భంలో అంపూ వద్ద భారత సైన్యానికి సహాయంచేసిన ఒక మోంపాపౌరుని పట్టుకుని చంపివేసారు. నేఫా సరిహద్దుకాపాడ్డవస్త అతని సమీపబంధువులకు ఇచ్చారు. 15 మైళ్ల పొడువు గల తవాంగ్ బమ్లా రోడు నిర్మాణం సందర్భంలో కామెంగ్‌లోని మోంపాలను చైనీయులు పనిలో పెట్టలేక పోయారు

ఈ రోడును నెలరోజులలో నిర్మించేందుకుగాను దాదాపు 600 మంది టిబెటన్లను బలవంతంగా పనిలో పెట్టారని తెలుస్తున్నది.

పాటిల్ నగర పర్యటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 31

కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ ఫిబ్రవరి 3వ తేదీన బొంబాయినుండి హైదరాబాదుకు రానున్నారు.

ఆయన అదేరోజున నగరంనుండి వెళుతారు.

బొమ్డిలా ప్రాంతంలో 25 లక్షల ఆస్తి ధ్వంసం

చైనీయుల దుష్కృత్యాలపై విదేశాంగశాఖ ప్రతినిధి వెల్లడి

న్యూఢిల్లీ జనవరి 31 (పి. టి. ఐ.)

కామెంగ్ డివిజన్‌లోని బొమ్డిలా దాని పరిసర ప్రాంతాలలో చైనీయులు సుమారు 25 లక్షలు విలువచేసే ఆస్తిని ధ్వంసం చేశారని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ అన్నారు,

నెలరోజుల చైనీస్ ఆక్రమణ అనంతరం ఆ ప్రాంతానికి తిరిగి వెళ్లిన భారత పరిపాలనాధికారులు అక్కడి దురాస్తినంతా చైనీయులు ఎత్తుకు పోయినట్లు తెలుసుకున్నారు

వారు ఎత్తుకు పోయిన వస్తువులలో ఆస్పత్రి సామగ్రి విద్యుత్పరికరాలు ఆహారవస్తువులు, ఐదు గ్రామాలలో కోసి సిద్ధంగా ఉంచిన పంట ధాన్యం. ప్రభుత్వ పశుక్షేత్రంలోని పశువులు ఉన్నాయి

సియాంగ్ లో మచుకా, మనిగాంగ్ పరిపాలనా కేంద్రాలనుండి కూడా చైనీయులు పై వస్తువులను ఎత్తుకొని పోయారు.

మచుకా నుండి లక్ష రూపాయలు విలువచేసే వస్తువులు. మనిగాంగ్ నుండి 50 వేలు విలువచేసే వస్తువులు ఎత్తుకు పోయారు.

పక్షం రోజులలో నేఫా అంతటా పౌరపాలన పునరుద్ధరణ

తేజ్‌పూర్: నేఫాలో చైనీయులు ఖాళీ చేసి వెళ్ళిన అన్ని ప్రాంతాలలోనూ పక్షం రోజులలో పౌరపాలన పునరుద్ధరణ పూర్తి కాగలదని నేఫా పాలక వ్యవస్థ ప్రతినిధి ఒకరు ఇక్కడ అన్నారు,

పౌర పాలన పునరుద్ధరణతో పాటు తమ నివాసాలు వదిలివెళ్ళిన తెగల ప్రజలకు పునరావాసం కూడా కల్పిస్తారు

నేఫా తూర్పు ప్రాంతంలో పౌరపాలన పునరుద్ధరణ ఇదివరకే పూర్తి అయిందని ఆయన అన్నారు. కామెంగ్ డివిజన్‌లో సూత్రాధికారులు శరణార్థులనహాయంలో నిమగ్నులై ఉండి అనేక ప్రాంతాలలో చెదరిఉన్నందున పునర్వ్యవస్థీకరణవల్ల పౌరపాలన పునరుద్ధరింపబడ లేదు.

చైనావారి అధీనంలో ఉన్న చివర కేంద్రం థాగ్‌లాండ్ ప్రాంతంనుండి వారు నిష్క్రమించారో, లేదో ఆ అధికారి తెలుపలేకపోయారు.

ఆసుపత్రికిఅవసరమయే పూర్తి సామగ్రి విరాళం

న్యూఢిల్లీ; బొమ్డిలాలో 80పడకలు గల ఆస్పత్రిని నెలకొల్పడానికి అవసరమయే పూర్తిసామగ్రిని ఇక్కడ పర్జికల్ పరికరాల ఉత్పత్తిదారులు పర్కుల సంఘం నేడు కేంద్రఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలానయ్యర్‌కు సమర్పించారు,

జలాంతర్గామి విధ్వంసక విమానం ప్రమాదం

14 మంది దుర్మరణం

వర్జీనియా, జనవరి 31

అమెరికాకు చెందిన జలాంతర్గామి విధ్వంసక గస్తీ విమానం అట్లాంటిక్‌లో ప్రమాదానికి గురి అయిన కారణంగా అందులోని 14 మంది మృతి చెందినట్లు నేడిక్కడికి తెలియవచ్చింది.

అగ్రికల్చరల్ యూనివర్సిటీకి కేంద్రం అనుమతించే సూచన

తిరుపతి, జనవరి 31 (పి.టి.ఐ.)

హైదరాబాదు వద్ద అగ్రికల్చరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి నిన్న ఇక్కడ అన్నారు.

ఈ యూనివర్సిటీ ఏర్పాటుకు కేంద్రం మంజూరు అభిస్తుందనే ముఖ్యమంత్రి ఆశాభావమని ఆయన అన్నారు

ఆంధ్రప్రదేశ్ పశువైద్య కళాశాల సంఘం ముగింపు సమావేశం సందర్భంలోనూ, వెంకటేశ్వరవ్యవసాయశాస్త్ర కళాశాలవిద్యార్థులసంఘప్రారంభోత్సవ సందర్భంలోనూ ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

పశువైద్య, వ్యవసాయశాస్త్రాల కోర్సుల మధ్య సామీప్యత్వం పెంపొందడానికి ఈ యూనివర్సిటీ దోహదం చేయగలదని ఆయన అన్నారు.

అగ్రికల్చరల్ యూనివర్సిటీలో శిక్షణ తరగతులను కూడా ప్రవేశపెట్టాలని అఖిలభారత స్థాయిలో జరిగినదనీ, కాని తృతీయ ప్రణాళికలో దీనిని ప్రవేశపెట్టాలనే అభిప్రాయానికి కేంద్రం ఆమోదించలేదనీ ఆయన అన్నారు.

ఫీల్డ్ వర్క్‌లో పైపుచ్యాన్ని సాధించి గ్రామీణ ప్రజలకు చేయూతగా ఉండాలని విద్యార్థులకు ఆయన ఉద్బోధించారు.

విద్యార్థులు తమ వృత్తి పవిత్రమైనదని భావించాలనీ, తద్వారా సక్రమ పద్ధతిలో నేత నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించగలరనీ, ఆయన అన్నారు.

ధూమపాన ఆచారం
వనితలను గమనించండి!
వనితలజతలో నున్నప్పుడు మీకు ముఖ్యమవడమైనేనే ధూమపానం చేయండి. కాని వారికి అసహ్యకరంగా కోపము కలిగింపకుండా చూచుకోండి మీరు ధూమపానము చేయుచుండగా వనితలు కలిసికొనుట తటస్థించేయదల వారిని అభినందించే ముందు సిగరెట్ తీసివేయండి. వారివద్దనుంచి వెళ్లిన తరువాత మరల ధూమపానం చేయుట తగిన మర్యాద.
ధూమపానమునకు, బహుళకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి
పనామా
Panama 20 CIGARETTES
ఇవి చివరి దమ్ము వరకూ మంచివి
ప్రత్యేక సంస్కరణ తయారు: గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ
Greens' Advtg.

పంచాంగం

శుక్రవారం

1-2-1963

శ్రీ శుభకృత్ సంవత్సర మాఘశుద్ధ అష్టమి రాత్రి 1-21 వరకు. భరణి తెల్లవారు జామున 4-22 వరకు వర్జ్యం పగలు 2-43 మొదలు 4-14 వరకు.

వ్యాపారస్తులకు: వెండిబంగారాలు నిలకడ, వ్రత్తినూలు మంది నూనె దినుసులు తేజి. బియ్యం ధర పెరుగడల

రైతులకు: నూతన ప్రాంతాభములకు ప్రతికూలము.

మంచిపనులు: ప్రయాణాలకు. అధికారులతో వ్యవహరించుటకు. స్థిరాస్తి పరిష్కారాలకు. డబ్బు లావాదేవీలకు నూతన ప్రయత్నాలకు పెట్టుబడులకు, కుటుంబ విషయాలకు మంచిదికాదు నిత్యకృత్య వృత్తి, ఉద్యోగాలకు సామాన్యంగా ఉండును. మోపగాండ్రను గమనించండి

అదృష్ట సంఖ్యలు: 6-1-0

ఆంధ్రభూమి

శుక్రవారం 1 ఫిబ్రవరి, 1963

ప్రమాదాల నివారణ

మొన్న తెనాలిలో వెంట్రుక వాసిలో తప్పిపోయిన రైలు ప్రమాదం వార్త ఒకటి వెలువడింది. ఒకే లైనుమీద రెండు ప్యాసింజరు రైళ్లు ఎదురెదురుగా వస్తూంటే, సమయానికి కనిపెట్టి హెచ్చరిక చేసిన ఒక ఆర్.ఎమ్.ఎస్. ఉద్యోగి తదితరుల అప్రమత్తత వల్ల గండం తప్పిపోయింది. లేకపోతే భీకరమైన మరొక రైలు ప్రమాదం జరిగిఉండేది. విజయవాడ నుండి రైల్వే అధికారులు వెళ్ళి దర్యాప్తు జరిపిస్తున్నారు కాబట్టి తప్పిదం ఎవరిదని ఊహాగానాలు చెయ్యలేము.

ఇటీవల కొన్ని ఏళ్లుగా రైలు ప్రమాదాలనేవి దేశంలో నిత్య నైమిత్తిక సంఘటనలైనాయి. ప్రాణాళికల ప్రకారం ఉత్పత్తి పరంగాలలో పెరిగినా పెరగకపోయినా. రైలు ప్రమాదాల శాతం విపరీతంగా హెచ్చింది. ప్రమాదం జరగడానికి రెండే రెండు కారణాలు కాయి ఉద్యోగుల నిర్లక్ష్యంవల్ల పొరపాటువల్ల ప్రమాదం రావచ్చు. లేదా యంత్రాలు సరిగా పని చేయకపోవడంవల్ల కావచ్చు. రైల్వే అభివృద్ధికి యిచ్చినంత ప్రాధాన్యం వాటి నిర్వహణకు యివ్వకపోవడంవల్లనో యేమో రైలు బళ్ళు. యింజను లైన్లు యంత్రాలు పెరుగుతున్నకొద్దీ నిర్వహణలో సామర్థ్యం పడిపోతున్నది. గూడ్సు బళ్ళ సిగటు "స్పీడు" గంటకు తొమ్మిదిమైళ్ళని ప్రభుత్వమే అంగీకరిస్తూంటే, నగరాలలో విచారించాలో అగత్యదు

పోనీ తాత గులాగ నెమ్మదిగా వెళితే వెళ్ళాయి సురక్షితంగా గమ్యస్థానం చేరుతాయా అంటే ఆ హామీ స్థైర్యం లేదు దారిలో ఢీ కొంటాయి పట్టాలు తప్పి పడిపోతాయి; రకరకాల ప్రమాదాలు జరుగుతాయి. భారత దేశంలో రైలు ప్రయాణం కన్న విమాన ప్రయాణం ఎక్కువ భద్రం అనే పరిణామం వచ్చింది. కాని కోట్లాది సామాన్యులకు రైలుప్రయాణంకూడాఖరీదైపోయింది. ధరలు ఖర్చుతుంది అప్పుడప్పుడు ప్రాణం కూడా ఖర్చవుతుంది.

రెచ్చిపోతున్న రైలు ప్రమాదాలు చూసి చివరకు ప్రభుత్వానికే కొంత కదలిక వచ్చింది. మరణించిన వారికి సానుభూతి తెల్పడంతో ఆగిపోతే లాభం లేదనుకుని. శ్రీ కుంజ్రూ అధ్యక్షతన ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ దేశవ్యాప్తంగా పర్యటించి సాక్ష్యాలు సేకరించి ప్రత్యక్షంగా నిర్వహణ పద్ధతులను తనిఖీ చేసి ఎట్టకేలకు ఒక బృహత్తర నివేదిక తయారు చేసింది. ప్రమాదాల నివారణకు కొన్ని సూచనలు అందులో పొందుపరచింది.

కుంజ్రూ కమిటీ సూచనలను యించుమించు అన్నింటినీ ఆమోదించినట్లు యీ మధ్యనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కమిటీ సూచనలలో కొత్తదనం ఏమీ లేదు. సేకరించిన సమాచారమూ అందరికీ ఏనాటినుండో తెలిసినదే. ఐతే అందరికీ తెలిసిన లోపాలు అలా జరుగుతూన్న చూస్తూ ఊరుకోవడం చర్య తీసుకోకపోవడం ప్రభుత్వ హోదాకు చిహ్నాలు అంత సులభంగా కదిలి లోపాలు సరిదిద్దితే అది ప్రభుత్వమెలా అవుతుంది!

రైళ్ళను నడిపించే సిబ్బందీ క్యాబిన్ సిబ్బందీ మొదలైన వారు నిర్ణీత కాలంకంటె ఎక్కువ గంటలు పనిచేయడం వల్ల అలసట వచ్చి పొరపాట్లు చేయడం జరుగుతున్నాయి నిర్లక్ష్యం. అసమర్థత - అవి ఉన్నాయిగాని. సిబ్బంది సంఖ్యలో కొరతకూడా ఉంది. సామర్థ్యం కుంటుపడడానికి అదొక కారణం. తరువాత, రైల్వే సిబ్బంది రిక్రూటుమెంటులో, ప్రొమోషన్లలో చాలా లోపాలున్నాయని కుంజ్రూ కమిటీ కూడా పరోక్షంగా అంగీకరించింది. ప్రతిభనూ సామర్థ్యాన్నిబట్టి కాక. సాంఘిక న్యాయం పేరిట వెనుకబడినతనం పేరిట ఉద్యోగాలూ ప్రమోషన్లూ ఇస్తూంటే ఆ విధాన ప్రభావం నిర్వహణపై ప్రసరించి. ఒక భాగం సిబ్బందిలో నిస్పృహ అలక్ష్యం జనింపచేసి అనేక అనర్థాలకు దారితీస్తున్నది.

ఈ లోచనీయ స్థితిని కుంజ్రూ కమిటీ చాలా నేర్పుగా విశదీకరిస్తూ కీలక స్థానాలలో నియమింపబడే సిబ్బందికి కొన్ని సైకాలజీ పరీక్షలు పెట్టి అర్హతానర్హతలను నిర్ణయించాలని సూచించింది ప్రతిపక్ష నాయకులు ఎన్నోసారు రైల్వే సిబ్బంది రిక్రూట్ మెంటు పద్ధతులను ప్రమోషను పద్ధతులను దృష్టాంతాలు చూపి విమర్శించారు. ఐనా ప్రభుత్వం చలించలేదు. కీలకోద్యోగాల విషయంలో కుంతత్వం. ఆశ్రిత పక్షపాతం బంధు ప్రీతి ప్రవేశిస్తే సాంఘిక న్యాయం సంగతి దేవుడెరుగుగాని రైలు ప్రయాణీకులు ప్రమాదంలో పడతారు. కేంద్ర ప్రభుత్వం యికనైనా జాప్యం చేయకండా కుంజ్రూ కమిటీ సూచనలను అమలులో పెట్టే కార్యక్రమాల్ని వెంటనే చేపట్టి. రైల్వేల నిర్వహణను చక్కబరచడం అవసరం. ప్రమాదాల పరంపరతో యిప్పటికే దేశం చాలా నష్టపోయింది.

లెబినాన్ ప్రధానితో ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుని సమావేశం

రావల్పిండి జనవరి 31

లెబనాన్ ప్రధాని రషీద్ కరామీతో ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుడు ఖుర్షీద్ కాశ్మీర్ సమస్యను నేడుచర్చించారు. తన దేశం చేస్తున్న కృషికి స్వయం నిర్ణయం హక్కు విషయంలో లెబనాన్ మద్దతు ఇవ్వాలని ఖుర్షీద్ కరామీని కోరారు. అనంతరం కరామీ నిర్మాణ్ పరిశ్రమలో వివిధ ప్రదేశాలను సందర్శించారు

వినాయకుడి వీణ

దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి చాటువు ఒకటుంది "పొద్దుబోక బాబుబొబ్బిలి కథ విని - గోడమీది బల్లెమూడలాగి-ఒక్క కేకవేసి ఊరుకున్నారయా-విశ్వదాభిరామ...." అని ఆ పద్యం. బొబ్బిలి కథ వినగానే బాబుగారికి శౌర్యం పెల్లుబికింది. వెంటనే ఏదో చేసెయ్యాలనుకున్నాడు గోడమీది బల్లెం ఊడలాగడంతో శౌర్యం కాస్తా చల్లారిపోయింది ఒక్క కేకవేసి చప్పబడిపోయాడు అంతే తరువాత అంతా యథాప్రకారమే. అధికారంలోఉన్న పెద్దలు అప్పుడప్పుడు వేసే కేకలు వింటూంటే, ఆ బాబుగారి శౌర్యం జ్ఞాపకానికొస్తుంది ఉండుండి గంభీరంగా మాటాడేస్తారు. ఈ భారతదేశంలో ప్రజల్ని పట్టి పీడిస్తున్న యీతి బాధలన్నింటినీ వెంటనే పోడుతుతి పెట్టి మంమ్మత్తు చేసేసామంటారు. అవినీతిని, ఆశ్రిత పక్షపాతాన్ని నిర్మూలిస్తానని ఒక ఘనుడంటాడు. అంచగొండితనాన్ని రూపుమాపుతామని మరొక మహనీయుడంటాడు అనడంతో వారి కర్తవ్యం తీరిపోతుంది.

* * *

కేంద్ర ప్రభుత్వంలో ఆరోగ్య శాఖా మంత్రి డాక్టరు సుశీలా నయ్యర్ ఆకోవకే చెందుతారు. ఉండుండి బ్రహ్మాండమైన వాగ్దానాలు చేసూండడం ఆమెకదో అలవాటు. చేసిన మర్నాడే వాటి సంగతి మర్చిపోవడం కూడా అలవాటే. ఆ మధ్య కత్తి మందుల ఉత్పత్తిమీద పెద్ద దుమారాన్ని లేవదీశారు అలాంటి సంఘవ్యతిరేక చర్యను మూల వేళ్ళతో పెకలించి రూపుమాపుతామని అభయమిచ్చారు కంపెనీలనూ హెచ్చరించారు అంతే కొద్ది రోజులలోనే అంతా మాటుమణిగిపోయి కత్తి మందుల తయారీ యథేచ్ఛగా సాగిపోతూనే ఉంది కత్తి మందులు తయారుచేసే కంపెనీల పేర్లయినా ఆ మందుల పేర్లయినా కనీసం చెప్పవలసిందని డాక్టర్లు. ప్రజలు అడిగారు. ఊహూఁ. అంతా పరమ రహస్యం. మంత్రిగారు బైటపెట్టలేదు

* * *

ఇప్పుడు మంత్రిగారు మరొక వాగ్దానాన్ని చేస్తున్నారు ఆహార పదార్థాల కత్తిని అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటారట. కత్తి మందుల సమస్య దిగ్విజయంగా పరిష్కరించివేశారు గనుక యిక కత్తిఆహార పదార్థాలపైన దాడిచేయాలని ఆమె సంకల్పం అందుకుగాను అవసరమైతే చట్టాలను సవరిస్తారట అదేమాట ఎప్పుడో ఎక్కడో విన్నట్టు జ్ఞాపకం. ఆ మాకు పూర్వం ఆహార మంత్రిగా ఉన్న శ్రీ కర్మార్కర్ కూడా అదే మాటన్నారు "చనినా రాగ్గురు చక్రవర్తులు మహీవక్రంబు పాలించి-" అన్నట్టు మంత్రులు వస్తారు వెళతారు. ఉపన్యాసాలివ్వడం వారి వంతు వినడం ప్రజల వంతు. ఆ ఆహార పదార్థాలను కత్తి చేయడం వర్తకుల జన్మహక్కు. అంచేత మంత్రుల ఉపన్యాసాలు వినిపించుకోకండా తమ పని తాము చేసుకుంటూపోయి నాలుగు రాళ్లు సంపాదించుకోవడం వర్తకుల వంతు పురాణ భారత దేశంలో దేనికీ పొంతన ఉండదు. "కర్మణ్యే వాధికారస్తే-" అన్నట్టు ఎవరి ధర్మాన్ని వారు నిర్వర్తించుకుంటూపోతారు. ప్రభుత్వం ఏదో చెబుతుందని ఆశ పెట్టుకున్న ప్రజలు చివరకు వెర్రివాళ్ళవుతారు.

* * *

"భాణోచ్ఛిష్ట మిదం జగత్-" అన్నట్టు, కత్తిలేని ఆహారపదార్థమనేది సామాన్యుడికి నేడుబజారులో దొరకడు. పాలు నెయ్యి వెన్న నూనెలు, పప్పు దినుసులు ఉప్పు, బియ్యం-సమ సమం కత్తి. ఆ మధ్యనే ఎక్కడో ముఖ్యమంత్రి శ్రీసంజీవ రెడ్డిఅన్నట్టు జ్ఞాపకం. ఇవాళ మనం ఆహారంగా తీసుకునే వాటిలో నూటికి ఎనభై పాళ్లు అంతా కత్తి అని; అరికట్టే నాథుడెవడు? వర్తక సంఘాలకు లాభాల తృష్ణ తప్ప మరొక ప్రేరణ లేదు. చట్టాలు చూడబోతే నిస్సహాయంగా ఉన్నాయి ఉన్నవాటినైనా సరిగా అమలుపరిచే సిబ్బందీ లేదు. ఆద్యంతం అవినీతి ఆవరించినప్పుడు ప్రజలు నిస్సహాయులుకాక ఏమవుతారు?

* * *

పాలకవర్గంవారు ప్రకటించే గణాంకవివరాలు వేరొకవిధంగా ఉంటాయి గాని యివాళ సామాన్య, మధ్యతరగతి సంసారాల్లో కుటుంబీకుల ఆరోగ్యాలను శుద్ధిగా పరీక్ష చేయిస్తే, ప్రయివేటు మెడికల్ డాక్టర్ల పేషెంట్ల జబ్బులను సర్వే చేయిస్తే, ఆ తరగతుల వారి ఆరోగ్యం క్రమంగా ఎంతగా క్షీణిస్తున్నదో అర్థమవుతుంది. ఈ రోజుల్లో యించుమించు అందరూ హృద్రోగంతో చనిపోతున్నట్టు వార్తా పత్రికలు చదివితే అనిపిస్తుందిగాని, ఆ జబ్బు ఎందుకంతగా ఎక్కువవుతున్నదో శాస్త్రీయమైన పరిశోధన జరగడంలేదు ఆహారపదార్థాల కత్తి అందరి ఆరోగ్యాలనూ క్షీణింపచేస్తున్నది వ్యాధులను ఎదుర్కొనే సత్తు శరీరంలో తెలియకుండా ధర్మమా అని అని కుదిరినప్పుడే కనబడినా అన్నీ కలిసి గుండెకాయను బలహీనపరుస్తున్నాయి అన్నింటికీ మూలకారణం తిండి పుష్టి లేకపోవడం జనబాహుళ్యం తినే ఆహారమే సత్తువలేనిది అందులో మళ్లీ కత్తి మధ్యతరగతి కుటుంబాల ఆరోగ్యాలు క్షీణించక ఏమవుతాయి?

* * *

బలవర్ధకాహారంగురించి "సెమినార్లు" జరిపించి, శాస్త్రజ్ఞులు గొప్పగొప్ప ఉపన్యాసాలిచ్చి లాభంలేదు బజారులో లభ్యమయే ఆహార పదార్థాలలో కత్తి లేకుండేటట్లు జాతిఆరోగ్యం సగం బాగుపడినట్లే కాని అంత శుద్ధిపట్టి కత్తిని ఎవరు విరోధిస్తారు? వర్తకవేత్తలు చేయడానికితగినంత సిబ్బందీలేదు ఉన్నవారిలో అవినీతి ప్రబలి పోయింది ఇలాంటి సంస్కరణలు జాతి మనుగడకే అత్యవసరం అనే సంగతి పాలకవర్గం గుర్తించదు. వర్తకులలో నైతిక ప్రమాణాలు హరించిపోయాయి అధవా ఒకటి రెండూ కత్తికేసులు పెడితే పది రూపాయిల జుర్మానాతో బైటకిరావచ్చు. చట్టాలు చూడబోతే అలాఉన్నాయి, ఇంత నికృష్టస్థితి ప్రపంచంలో మరే దేశంలోనూ లేదు. గట్టిగా చర్య తీసుకుని ప్రజలను ఆదుకోవలసిన మంత్రులు అడపాతడపా ఫోన్లు ఉపన్యాలిచ్చి ఊరుకుంటారు బజారు ఊడదీయడం మళ్లీ చూరులో పెట్టేయడం-అంతే

—(గోరా)

విశ్వవిచారధారలు

వైకటిలో ఇల్లాలు మొగుడిని కొట్టి మొర పెట్టుకుందట అలా ఉంది చైనా సోదరుల ఘోష పనిమాలా పలుచోట్ల చైనా ప్రతినిధులు తమ మీద భారత ప్రభుత్వం ఎంతటి అత్యాచారం జరుపుతున్నదీ ఎంత దురాక్రమణకు ఒడిగట్టుకున్నదీ అమోఘంగా ఏకరువు పెడుతున్నారట. అయితే ప్రపంచంలోని మిగతా దేశాలన్నింటికీ పెదురు తెరలు ఇనుపతెరలూ లేవు కనుక, ఆ దేశాల ప్రజలు మిగతా ప్రపంచాన్ని కూడ ఏ అంతులూ లేకుండా చూస్తున్నారు కనుక. యథార్థ పరిస్థితులతో చైనా వారి ఉపన్యాసాలని పోల్చి చూస్తున్నారట అక్కడికీ ఒక ప్రముఖ మహిళ అడగనే అడిగిందట "దురాక్రమణ భారత దేశమే మీ దేశంపై జరిపి ఉంటే మీరంతా వారి దగ్గరకే ఎందుకు తరలివెళ్ళినట్టు, వారే తరలి మీదగ్గరకు రావాలి కదా" అని.

* * *

అసలు అబద్ధాలాడడంకూడ ఒక పెద్ద కళ. ఆడిన అబద్ధం గొడకట్టినట్టుగా ఉండాలిగాని తడక పెట్టినట్టుగానా! కాస్త ఎక్కామినేషన్ వరకు పరిస్థితిని తెమ్మనుకుంటే అలాంటి అనేకతవ అబద్ధాలు ఇట్టే విగిపోతాయి అటు అక్కడికీ ఇక్కడికీ తమ ప్రతినిధుల్ని పంపి మహోపన్యాసాల నిప్పించి మన దేశంపైన అభాండాలను ప్రచారం చేయించడం ఇటు రాయబారాలు తత్వాలు కెక్కిపోయి ఎప్పటికప్పుడు నా అవసరం. —(రిమాదేవి)

సమితిలో సభ్యత్వంలేకపోవడమే చైనా ప్రస్తుత వైఖరికి కారణం

నవలా రచయిత్రి పెరల్ బక్ వివరణ

బొంబాయి, జనవరి 31

చైనాకు సమితిలో ప్రవేశం కల్పించిఉంటే ప్రపంచంపట ఆదేశం వైఖరి మరో విధంగా ఉండి ఉండేదని ప్రసిద్ధ నవలా రచయిత్రి పెరల్ బక్ నిన్న సాయంత్రం ఇక్కడ ఇండియా ప్రెస్ గిల్డ్ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

ఆమె చైనా దేశ చరిత్రను సమీక్ష చేస్తూ, ప్రపంచ సమస్యల పట్ల చైనా అవలంబిస్తున్న వైఖరికి కారణాలను చైనా చరిత్రను పర్యాలోకన చేస్తే, గ్రహించడానికి వీలవుతుందని అన్నారు శతాబ్దాలపాటు చైనా ప్రపంచంలో ఎకాకిగా ఉన్నదని, అనేక కారణాల వల్ల ఇతర ప్రపంచంతో సంబంధం లేకుండా ఉన్నదని పెరల్ బక్ వివరించారు.

పెరల్ బక్ మొన్న ఇక్కడికి వచ్చారు.

మనకు అభిమతమైనా కాకున్నా సమితిలో సభ్యత్వం కలిగి ఉండడానికి ప్రతి దేశానికి హక్కు ఉన్నదని ఆమె అన్నారు. చైనా చరిత్రలో ఒక ఘట్టంలో కమ్యూనిజం వచ్చిందనీ, ఈ పరిణామం ఆదేశానికి, ప్రపంచానికి కూడా ప్రమాదకరమైందని ఆమె అన్నారు.

ఆలోచ్చారాలో భూకంపం

ఆలోచ్చారా, జనవరి 31

ఆలోచ్చారాలో నిన్న స్వల్పమైన భూకంపం కలిగింది.

వరంగల్ మార్కెటులో పట్టధర తగ్గుదల

(ఆంధ్రభూమి విలేఖరి)

వరంగల్, జనవరి 31

ఈవారంలో వరంగల్ మార్కెటులో పట్లూ బియ్యం టోకుధరలు ఐదురూపాయలు పడిపోయినవి, బియ్యం, పప్పులూ నూనె, మిరపకాయల చిల్లర ధరలు మాత్రం యథాతథంగానే ఉన్నాయి. ఈవారం వరంగల్ మార్కెటులో ఈ క్రింద తెలిపిన విధంగా క్వింటాల్ ఒక్కింటికి ధరలు నమూనా రైతాయి: సన్నపట్టు కొత్తవి రు. 34-50. సన్నపట్టు పాతవి రు. 41-00. మధ్యరకపుని కొత్త వి రు. 31-00, పాతవి రు. 34-50 ముతక రకంపట్టు కొత్తవి రు. 30-00, పాతవి రు. 32-25; తెల్లజొన్నలు రు. 40-00 ఎర్రజొన్నలు రు. 33-25. మొక్కజొన్నలు రు. 30-00 గోధుమలు అన్నీ రు. 65-00 పర్శాలీ రు. 50-00 పప్పులు

తొలి పరాజయాలను అవమానాలని అనడం భావ్యంకాదు

ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 31

ఉత్తర సరిహద్దు ప్రాంతంలో సుస్థిరత నెలకొన్నప్పటికీ దాన్ని శాంతి చిహ్నంగా భావించి అలక్ష్యం వహించటం తప్పిదం కాగలదని ప్రధాని నెహ్రూ నడిక్కడ అన్నారు. చైనా దురాక్రమణ ప్రకటన అనంతరం నేఫా, లడాక్ లలో కాల్పులు ఆగిపోయినప్పటికీ కొంతగా దాడులిరిగే ప్రమాదం సదాఉందని ఆయనఅన్నారు

గురు రామదాస్ జయంతోత్సవం సందర్భంగా ఇక్కడ ఏర్పాటైన బహిరంగసభలో నెహ్రూ ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు

చైనా దాడిదృష్ట్యా అభివృద్ధిప్రణాళికలను నిలిపివేయాలని కొందరు సూచిస్తున్నారని ప్రధాని అన్నారు. కాని ఈ రెండు బాధ్యతలను ప్రజలు భరించవలసివుందని ఆయన అన్నారు.

యుద్ధరంగంలో కొన్నిపరాజయాలు కలిగినందున ఇండియా కించపరచబడిందని కొంతమంది అనటం తనకు బాధ కలిగిస్తున్నదని నెహ్రూఅన్నారు.

"పరమోత్తమమైన సాంప్రదాయంగల మహాతరదేశం మనది. అంత సులభంగా కించపరచబడేజాతి మనది కాదు పరాజయాలుమనకు ఆపేదన కలిగించినవి, అయితే అని మినహ్ని కించపరచలేదు" అన్నారునెహ్రూ.

రిహాండు ప్రాజెక్టు విద్యుచ్ఛక్తి పంపిణీ సమస్య

లక్నో, జనవరి 31 (పి.టి.ఐ.)

ఫిబ్రవరి నెల 28,24 తేదీలలో సెంట్రల్ బోర్డు కౌన్సిల్ సమావేశం జరిగినప్పుడు రిహాండు మాతా టీలా డామల్ ద్వారా ఉత్పత్తి జరుగనున్న విద్యుచ్ఛక్తిని యు. పి. మధ్య ప్రదేశ్ రాష్ట్రాలలో పంపకాన్ని గూర్చి చర్చలు జరుపుతారని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రభానుగుప్త నిన్న ఇక్కడ అన్నారు.

కౌన్సిల్ సమావేశంలో పాల్గొని శ్రీ గుప్తా భోపాల్ నుండి లక్నోకు విమానంలో బయలుదేరారు కౌన్సిల్ సమావేశం త్వరలోనే హరిద్వారంలో జరుగనున్నదని శ్రీ గుప్తా తెలిపారు.

రిహాండు విద్యుచ్ఛక్తిని పంచుకొనే విషయంపై చర్చ జరిగిందా లేదా అని మాటిగా అడిగిందానికి ఈ విషయం కౌన్సిల్ సమావేశంలో చర్చకే రాలేదని వారు తెలిపారు.

ఇష్టాగోష్ఠిగా నైనా ముఖ్యమంత్రులిద్దరూ ఈ విషయాన్ని గూర్చి మాట్లాడివారా లేదా అనేదానికి "మేమిరువురమూ ఇష్టాగోష్ఠిగా స్నేహపూర్వక సంభాషణలు జరిపాము ఇష్టాగోష్ఠి సమావేశాలు పత్రికల్లో వార్తలను ప్రకటించేందుకు ఉండవనివారన్నారు

ఇంకా ఏ విషయాలపై చర్చ జరిగిందని అడగా జాతీయ సమైక్యత విషయంపై ఆలోచించేందుకు కౌన్సిల్ ఒక కమిటీని ఏర్పాటు చేసిందని శ్రీ గుప్తా అన్నారు

కమిటీ నిర్ణీత గడువులోలో సమావేశాలు జరిపి తన నివేదికను సమైక్యత సంఘానికి సమర్పిస్తుందని అన్నారు

ఆగ్రాలోని కెమికల్ ఎగ్జామినర్ మధ్యప్రదేశ్ పరిసర రాష్ట్రాలనుండి వస్తువులను పరీక్షార్థం పంపినప్పుడు కొంత ఫీజును వసూలు చేస్తున్నారనీ ఈ ఫీజు రాష్ట్ర రాష్ట్రానికి భిన్నంగా ఉన్నదనీ ఇకముందు ఒకే విధమైన రేట్లతో దీన్ని విధించాలని కౌన్సిల్ చర్చించిందని వారు తెలిపారు.

రెండు రాష్ట్రాల సరిహద్దుల్లోని రోడ్డు రవాణాలను బాగుపరచాలని కూడా కౌన్సిల్ అంగీకరించిందని ముఖ్యమంత్రి తెలిపారు.

ఉభయ ప్రభుత్వాలూ రెండు రాష్ట్రాలకూ పరస్పరం లాభప్రదంగా ఉండేవిధంగా రోడ్డు రవాణాను విస్తృతపరచే పథకాలను రూపొందించాలని అంగీకరించడం జరిగిందని శ్రీ గుప్తా తెలిపారు.

రెండు రాష్ట్రాల లోపలి నదుల్లో ఓడలను నడపుటా టోల్ విధించుటా మున్నగు కొన్ని సమస్యలింకా అట్లానే ఉన్నాయనీ, ఈ విషయాలను ఆయా రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లకు పంపి పరిశీలింపజేసి నివేదిక రప్పించాలని నిర్ణయించటం జరిగింది

ఉభయరాష్ట్రాలూ ఉమ్మడిగా రోడ్డు దారుల నెదుర్కొన్న విషయంపై కూడా చర్చ జరిగిందా అనే ప్రశ్నకు ఈ విషయం కార్యక్రమ పటికలో లేకుండిందని వారన్నారు.

సెనగలు రు. 4-5-00 కందులు 41-75 పెసలు 43-25 బియ్యం: కిలో డి సాంబారులు రు. 60 నుండి రు. 70-00 వరకు, కృష్ణకాటుకలు రు 48 నుండి రు 56-00 పాలవన్నాలు 47-00, గొల్లెలు 45-00 అక్కుళ్ళు రు. 47-00 నూనెగింజలు: వేలు సెనగ కొత్తది రు 40-50 వేలు సెనగ పాతది రు 63-75 ఆముదాలు రు. 60-00 నువ్వులు రు. 92-00 మిరపకాయలు దేశీ రు. 270-00 పసుపుదుంపలు కొత్తది రు. 92-00 ఉల్లిగడ్డలు రు 34-50 ధనియాలు రు. 50-00 వెల్లుల్లి రు. 77-50

దురాక్రమణ ప్రమాదం తొలగిపోయిందని భావించరాదు

హోం మంత్రి శ్రీ శాస్త్రి హెచ్చరిక

భోపాల్, జనవరి 31

చైనా యుద్ధవిరమణ ప్రకటించినప్పటికీ, దురాక్రమణ ప్రమాదం ఇంకా తొలగిపోలేదని కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి. నిన్న ఇక్కడ జాతీయ రక్షణ మహిళా మండలి సమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

ఏ క్షణంలో ఏ విపత్కర పరిణామం సంభవించినా దానిని ఎదుర్కొన డానికి జాతి సంసిద్ధంగా ఉండాలని కూడా ఆయన హెచ్చరించారు.

రక్షణ కృషిలో భారత మహిళల సేవను శ్రీ శాస్త్రి ప్రశంసించారు ప్రజలు వదంతులకు చెవి ఒగ్గరాదని శ్రీ శాస్త్రి అన్నారు

గుంటూరు జిల్లా గ్రంథాలయ సంఘ సర్వసభ్య సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

గుంటూరు, జనవరి 31

గుంటూరుజిల్లా గ్రంథాలయ సంఘ సర్వ సభ్య సమావేశము నిన్నటి రోజున శ్రీ సరస్వతి గ్రంథాలయము నందు జరిగింది. సమావేశమునకు శ్రీ జాస్తి వెంకటనరసయ్యగారు అధ్యక్షత వహించారు. యీ సమావేశ ముకు ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీపాతూరి నాగభూషణం గారు విచ్చేశారు

కొత్త సంవత్సర ఎన్నికలు జరిగాయి. శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావు గారు అధ్యక్షులు, శ్రీ జాస్తి వెంకటనరసయ్య చౌదరి శ్రీకోటేశ్వరరావుగారు, ఉపాధ్యక్షులు, శ్రీ తిప్పురమల్లు లక్ష్మయ్య గుప్త; ప్రధాన కార్యదర్శి శ్రీ కోలిశెట్టి సుబ్రమణ్యం సహాయ కార్యదర్శి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఎం. ఎల్. ఎ. నాగినేని వెంకయ్య, పమ్మి వెంకటరమణారెడ్డి, గుంటుపల్లి జ్వాలాంధ్ర నరసింహారావు గారలు సభ్యులు మరి ఆరుగురును కోఆప్టుచేసుకొనుటకు అధికార మివ్వటమైనది

ప్రథమములో ఇటీవల స్వర్గస్థులయిన తిప్పురనేని గోపీచంద్ కాటూరి వెంకటేశ్వరరావుమల్లంపల్లి సోమశేఖరశర్మ గడ్డలింగయ్య చౌదరి మూల్పూరిరంగయ్య, కెండికూర్మన్న నన్నపనేని వెంకట సుబ్బయ్య గారల అకాల మరణములకు విచారము వెలిబుచ్చుచూ, వారి కుటుంబాలకు సంతాపము ప్రకటిచుచూ తీర్మానములు ఆమోదించారు.

గ్రంథాలయ చట్టమున ఏర్పడిన స్థితిని విపులీకరించుచూ సంఘ పురోభివృద్ధి నిగూర్చి కార్యదర్శి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య పాతూరి నాగభూషణంప్రభృతులు ప్రసంగించారు.

కార్యదర్శి శ్రీ లక్ష్మయ్య గుప్త వందన సమర్పణతో ముగించబడెను.

ఉమ్మడి మార్కెటులో డెన్మార్కు ప్రవేశం కేవలం అనూహ్యం

డానిష్ ప్రధాని ప్రకటన

పేరిస్, జనవరి 31

ప్రస్తుత పరిస్థితిలో ఉమ్మడి మార్కెట్‌లో డెన్మార్కు ప్రవేశ మన్నది అనూహ్యమని డానిష్ ప్రధాని కాగ్ నిన్న సాయంత్రం లండన్ చేరిన సందర్భంలో పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ అన్నారు.

బ్రిటిష్ ప్రధాని మాక్‌మిలన్‌తో విదేశాంగ మంత్రి లార్డ్ హోమ్‌తో సంప్రతింపులు జరిపే నిమిత్తం డానిష్ ప్రధాని లండనుకు వచ్చారు.

కేంద్రమంత్రి బి. గోపాల్ రెడ్డి తిరుపతి పర్యటన

మద్రాస్, జనవరి 30 (పి. టి ఐ)

కేంద్ర రేడియో సమాచార శాఖ మంత్రి శ్రీ బి గోపాలరెడ్డి నేటి ఉదయం. న్యూఢిల్లీనుండి ఇక్కడకు వచ్చారు.

ఆయన రేపు ఉదయం పల్లూరు వెళ్లి అక్కడనుండి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ఉపన్యసించేందుకై ఫిబ్రవరి 2 వ తేదీన తిరుపతికి చేరుకుంటారు

ఆదేరోజున ఆయన తిరిగి మద్రాసుకు చేరుకొని. ఆదురునాడు ఉదయం న్యూఢిల్లీకి బయలుదేరతారు

పారిస్, జనవరి 31

ఈనెల 20వ తేదీన ఉత్తర అంగోలాలోని కనిలాంగా వద్ద జరిగిన ఘర్షణలో అంగోలన్ విప్లవకారులు 19మంది పోర్చుగీస్ సైనికులను వధించారు.

రాష్ట్రంలో చేనేత వస్త్రాల నిల్వలపట్ల ఆందోళన

హైదరాబాదు, జనవరి 30 (పి.టి ఐ,)

రాష్ట్రంలో ప్రైమరీ నేతన్నల్ కోఆపరేటివ్ సొసైటీలు, అపెక్స్ నేతన్నల్ కోఆపరేటివ్ సొసైటీలలోను ఒక కోటి డెబ్బైఒకటి లక్షల రూపాయల విలువగల చేనేతవస్త్రాల నిల్వలు మిగిలిపోయినందువల్ల తీవ్ర పరిస్థితి ఏర్పడిందని, ఆంధ్ర చేనేత పనివారల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య నేడొక పత్రికా ప్రకటన చేసారు.

వివిధ వస్త్రాలు, తెగుళ్ళవల్ల ధాన్యపు పంట దెబ్బతిన్నందున, వ్యవసాయదారులు వస్త్రాలను ఈసారి బాగా కొనుగోలుచేయలేదని, ఈ కారణం వల్లనే. ఈ విధంగా నిల్వలు మిగిలిపోయాయని ఆయన అన్నారు.

చేనేత వారోత్సవాలను జరుపకూడదన్న భారతప్రభుత్వం నిర్ణయంకూడా పరిస్థితి విషమించడానికి తోడైందని అన్నారు.

ఏమైనప్పటికి ఫిబ్రవరి 17వ తేదీ నుండి చేనేత వారోత్సవాలను జరుపడానికి ఆంధ్ర చేనేత పనివారల సంఘం నిర్ణయించుకున్నదనీ, కనుక అధిక నిల్వల కారణంగా ఏర్పడిన విషమ పరిస్థితిని ఎదుర్కొనేందుకై ఈ వారోత్సవాలు జరిగే సమయంలో అమ్మే చేనేత వస్త్రాలకు ప్రత్యేక రిబేటును యివ్వడానికి అనుమతించాలిందని అఖిలభారత చేనేత వస్త్రాల బోర్డుకు ఆయన ఒక విజ్ఞప్తి చేశారు.

"పొంగల్" పండుగ సందర్భంలో అమ్మే వస్త్రాలపై ప్రత్యేక రిబేటు యివ్వడానికి ఆంధ్ర చేనేత పనివారల

కర్నూలులో బస్సు సర్వీసుల జాతీయీకరణ

ఏప్రిల్ నుండి అమలు పరచాలన్న విధానానికి తిరుగు లేదని మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జనవరి 31

కర్నూలు జిల్లాలో ఏప్రిలు 1 నుంచి రోడ్డు రవాణా జాతీయ కరణ పథకాన్ని అమలు పరచాలనే ప్రభుత్వ నిర్ణయంలో మార్పేమీ లేదని రవాణా శాఖా మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఈ రోజున విలేఖరులకు చెప్పారు

దేశంలో ప్రస్తుతమున్న అత్యవసర పరిస్థితి దృష్ట్యా అనుకున్న ప్రకారం కొత్త బస్సులు అందనందున కర్నూలు జిల్లాలో రాష్ట్రరోడు రవాణా సంస్థ వారు తమ బస్సులను ప్రవేశపెట్టడంలో కొంత ఆలస్యం కావచ్చునని ఇటీవల వెలువడిన వార్తలు నిరాధారమైనవని మంత్రి చెప్పారు

కర్నూలు జిల్లాలోని బస్సు సర్వీసులను రోడు రవాణా సంస్థ నిర్వహించే విషయమై ప్రైవేటు ఆపరేటర్లు తెలిపిన అభ్యంతరాలను ప్రభుత్వం పరిశీలించినదనీ వాటిని త్రోసిపుచ్చడం కూడా జరిగిందనీ ఆయన అన్నారు.

శ్రీశైల దేవస్థానం వారు శ్రీశైలం రోడు కూడా తమదే అంటున్నారు కాబట్టి ఆ రోడుపై రవాణా సంస్థ బస్సు సర్వీసును నిర్వహించవచ్చునో లేదో ఇంకా పరిశీలనలో ఉందని శ్రీ గురుమూర్తి అన్నారు ప్రస్తుతం ఈ రోడ్‌పై దేవస్థానం వారే బస్సులను నిర్వహిస్తున్నారు

ఇండియాపై చైనా దాడి విశ్వాస ఘాతకత్వం

కాన్ ఫ్రాన్సిస్కోలో మీనన్ భారత దౌత్యాధికారి విమర్శ

కాన్ ఫ్రాన్సిస్కో జనవరి31(రాయిటర్)

ఇండియాపై చైనా దాడి "కేవలం విశ్వాసఘాతకమైన చర్య"అని ఇక్కడ భారత దౌత్యధికారిగా నియమితులైన వీ కృష్ణ మీనన్ అన్నారు

అంతర్జాతీయ ఐక్యరాజ్యసమితిలో చైనాకు సభ్యత్వం ఉండరాదని తన భావన కాదని శ్రీ మీనన్ విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

"సమితిలో సభ్యత్వం పవిత్రపరచనకు ముట్టే పరితిఫలంగా భావించరాదు" అని ఆయన అన్నారు. శ్రీ వీ. యమ్ మీనన్ ఇదివరలో చైనా టిబెట్‌లోని భారత రాయబార కార్యాలయాలలో ఉద్యోగిగా పనిచేశారు.

ఇండియాపై దురాక్రమణ జరిపినప్పటికీకూడా సమితిలో చైనా సభ్యత్వంకోసం ఇండియా యత్నాలను కొనసాగిస్తూనే ఉండగలదని ఆయన అన్నారు

ఇండియా పశ్చిమ రాజ్యాల కూటమిలో చేరడం అంటే ప్రపంచం రెండు శిబిరాలుగా విభక్తం కావాలని కాంక్షిస్తున్న చైనా అభిమతం యీడేరుటమేనని ఆయన అన్నారు

ఇండియన్ రెడ్ క్రాస్‌కు యుద్ధ ఖైదీల జాబితా

హోంకాంగు జనవరి 31 (ఎ. ఎఫ్. పి.)

భారత చైనా సరిహద్దు పోరాటంలో పట్టుబడిన సుమారు 800 మంది భారత యుద్ధ ఖైదీల జాబితాను భారత్ రెడ్ క్రాస్ సంస్థకు చైనా రెడ్ క్రాస్ సంస్థ పంపిస్తున్నదని చైనా వార్తా సంస్థ ప్రకటించింది

యుద్ధఖైదీల పేర్లూ చిరునామాలూ ఆరోగ్య పరిస్థితులూ ఈ జాబితాలో పేర్కొన్నట్లుకూడా ఆ వార్తా సంస్థ తెలిపింది

ఈ జాబితాలో పేర్కొన్న యుద్ధ ఖైదీల సంఖ్యను పెకింగ్‌లోని భారత దౌత్య కార్యాలయానికి చైనా విదేశాంగ శాఖ తెలిపింది

డాక్టర్ స్టీవర్టుకు కామన్వెల్త్ విద్యా సంఘం డైరెక్టర్ పదవి

న్యూఢిల్లీ, జనవరి 31

టొరంటోలోని డాక్టర్ ఫ్రేమన్ కెనెత్ స్టీవర్టును కామన్ వెల్త్ విద్యా వ్యవహారాల సమన్వయ సాధక సంఘ కార్యదర్శిగానూ కామన్ వెల్త్ విద్యా వ్యవహారాల అనుబంధశాఖ (లండన్) డైరెక్టరుగానూ నియమించినట్లు కామన్ వెల్త్ విద్యా వ్యవహారాల అనుసంధాన సంఘం ప్రకటించింది

1960 ఏప్రిల్ నుంచి డైరెక్టరుగా పనిచేస్తున్న భారతీయుడు డాక్టర్ వి. యస్ రూపాసింగ్ డాక్టర్ స్టీవర్ట్ ఇప్పుడు ఈ పదవికి నియమితులైనారు డాక్టర్ రూపా ఈ పదవికి మొట్టమొదటి డైరెక్టరు డాక్టర్ స్టీవర్ట్ ఈయేడు జూన్ 1 వ తేదీన తన పదవిని స్వీకరిస్తారు

డాక్టర్ స్టీవర్ 1918 లో జన్మించారు, ఆయనకు ఎం. ఏ. ఎం. ఇ డి పట్టాలేగాక ఎల్. ఎల్. డి డిగ్రీ కూడా ఉంది కెనడాలో విద్యారంగంలో ఆయన చేసిన సేవకు పరిగణనగా ఆల్బర్టా విశ్వవిద్యాలయం ఆయనకు ఈ గౌరవ డిగ్రీని ప్రదానించింది

బర్మాలో విదేశీయుల పర్యటనలపై నిర్బంధాలు

రంగూన్, జనవరి 31 (పి. టి. ఐ)

బర్మాలోని విదేశ దౌత్య కార్యాలయాల అధికారులు గానీ, సందర్శనార్థం వచ్చే వారుకానీ స్థానిక సైనిక కమాండర్లు అనుమతినిచ్చే ప్రాంతాలలో మాత్రమే ఇకపై పర్యటించే అవకాశం లభిస్తుందని స్థానిక ఇంగ్లీషు దినపత్రిక "నేషన్" నేడు ఒక వార్త ప్రచురించింది

దేశ భద్రతా కారణాలవల్ల నే ఈ చర్య గైకొన్నట్లు ఆవార్తవల తెలుస్తున్నది.

నిర్బంధాలు లేకుండా ఎక్కడ కనిపిస్తే అక్కడికి పర్యటించడానికి గల అవకాశాలను సందర్శకులు దుర్వినియోగ పరచుకొని ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సామాన్య ప్రజలలో అసంతృప్తి కలిగించడానికి యత్నించిన విచారకర సంఘటనలు కొన్ని ప్రభుత్వ దృష్టికి వచ్చాయని ఆపత్రిక పేర్కొన్నది

తిరుగుబాటు దారుల కార్యాలయాలు అధికంగా కల ప్రదేశాలలో కొంతమంది సందర్శకులు ప్రమాదానికి లోనయిన సంఘటనలు కూడా ఉన్నాయని ఆపత్రిక పేర్కొన్నది

కాచిన్ రాష్ట్రంలోని కిడోరోడ్డుపై విదేశీయులు ఎవరూ ఇకపై ప్రయాణం చేయరాదని కూడా స్థానిక పత్రికలు వార్తలు ప్రచురించాయి

"భారత, చైనా సరిహద్దు వివాదం వల్ల అక్కడ ఏర్పడిన అసాధారణ పరిస్థితులే" ఈ చర్య గైకొనడానికి కారణమని పత్రికలు పేర్కొన్నాయి

బోర్నియోసరిహద్దులలో ఇండోనీషియా సాయుధ దళాల గస్తీ చర్యలు

జకార్తా జనవరి 31 (రాయిటర్)

మలేయా ఉత్తర బోర్నియోలోతమకుగల సరిహద్దులలో తమ వైమానిక నౌకాదళాలు గస్తీచర్యను జరుపుతున్నట్టు రేడియో ప్రసారంలో ఇండోనీషియా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.

అయితే ఇండోనీషియా సాయుధ దళాల కార్యకలాపాల వల్ల ఆస్ట్రేలియా మలేయా ఫిలిప్పైన్స్ దేశాలు ఆందోళన చెందవలసిన పని లేదని పేర్కొన్నారు.

దేశ ప్రజల, విప్లవ రక్షణకే ఈ కార్యకలాపాల నిర్వహణ అళయమని ఇండోనీషియా ప్రభుత్వం స్పష్టీకరించింది

బోర్నియో అటవీ ప్రాంతాలలో బ్రిటిష్ ప్రత్యేక వైమానిక బలగదళం దిగిన విషయం పాఠకులకు విదితమే.

యూరప్‌లో తిరిగి అత్యధిక హిమపాతం

మృతుల సంఖ్య 440 కి పెరుగుదల

లండన్, జనవరి 31 (ఎ పి)

తీవ్రమైన మంచు తుఫానులు అంతటా నేడు భీషణంగా వీయడంతో గతకొన్ని వారాలుగా అవరించిన శీతల వాతావరణంతో తీవ్రతరమవుతున్నట్లు ఆకలు వమ్ము అయినవి.

ఈవారి రోమ్ నగరానికి కూడా హిమాపాతం తప్పలేదు 1959 పిమ్మట ఈ నగరంలో హిమపాతం రావడానికిది మొదలు,

మృతుల సంఖ్య 440 కి పెరిగింది హిమపాతం మంచి సామాన్యంగా తప్పకొంటూ ఉండే రివరా, నైస్, కెన్స్ నగరాలకు కూడా ఈసారి తప్పలేదు

అమెరికా సంఘం లియోపాల్డ్‌విల్ చేరిక

లియోపాల్డ్‌విల్, జనవరి 31(రాయిటర్)

అమెరికా విదేశాంగ శాఖలోని అంతరాష్ట్రీయ వ్యవహారాల ఉపమంత్రి హార్లన్ క్లీవ్‌లాండ్ నాయకత్వాన ఆరుగురు సభ్యుల అమెరికా సంఘం నేడు ఇక్కడకు వచ్చినది.

కాంగో ఆర్థికావరణాలను పరిశీలించే నిమిత్తం ఈ సంఘంఇక్కడకు వచ్చింది.

కాంగో లో కటాంగా పునరేకీకరణతో దేశాభివృద్ధి కార్యక్రమ దశ ప్రారంభమైనదని క్లీవ్‌లాండ్ అన్నారు.

కాంగో అవసరాలను తెలుసుకొనడానికై కేంద్ర ప్రభుత్వంతోటి, సమితితోటి సంప్రదింపులు జరపడం తమ కార్యక్రమమని ఆయన అన్నారు.

కాంగోలో ఈ సంఘం పదిరోజుల పాటు ఉండవచ్చును.

నగరానికి వచ్చిన జాఫరీ నృత్య నాటక బృందం సభ్యులు

నగరానికి అమెరికా బాలే కళాకారుల బృందం రాక

ఫిబ్రవరి 5, 6, 7 తేదీలలో రవీంద్రభారతిలో నృత్య ప్రదర్శనలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 31

బ్యాలేనృత్య ప్రదర్శనలలో ప్రపంచ ఖ్యాతి చెందిన ప్రముఖ కళాకారుల బృందం దర్శకుడు రాబర్ట్ జాఫరీ తమ జట్టుతోసహా నేడు నగరానికి వచ్చారు.

ఈ బృందంలో 22మంది కళాకారులు 2 మంది సంగీత విద్వాంసులు ఉన్నారు

ఆంధ్ర ప్రదేశ్ పౌరరక్షణ కమిటీ సాంస్కృతిక యూనిట్ వారు: హైదరాబాద్‌లో ఉన్న యు యస్ ఐ. యస్ పౌర సంబంధాల అధికారి శ్రీ సియ సవలస్. ఈ కళాకారులకు విమానాశ్రయంలో స్వాగత మిచ్చారు

జాతీయ రక్షణనిధి సహాయార్థం ఫిబ్రవరి 5 6.7 తేదీలలో రవీంద్ర భారతిలో, జాఫరీ బ్యాలెట్ బృందంవారి నృత్య ప్రదర్శనలు జరుగుతవి

ఆచార్య వినోబా చైనీస్ భాషాధ్యయనం

ఇండోర్ జనవరి 31 (పి టి.ఐ)

ఆచార్య వినోబాభావే ప్రస్తుతం చైనా భాషను అభ్యసిస్తున్నారు

ఇటీవల విశ్వభారతిని సందర్శించిన సందర్భంలో వినోబాజీ చైనీస్ భాషాధ్యయన ఆరంభించారు. విశ్వభారతిలో చైనా విభాగం ప్రధానాచార్యుడైన టాన్ యన్ సేన్ వద్ద శిష్యరికంలో ఆచార్య వినోబా చైనీస్ భాషను నేర్చుకోవడం మొదలుపెట్టారు,

ఆ మీదట ప్రొఫెసర్ నారాయణ సేన్ వినోబాజీ వెంట వారధాత్రలో పాల్గొంటూ ఆయనకు చైనీస్ భాషను చేర్చుతున్నారు

"కమ్యూనియన్ సూక్తులు" అనే గ్రంథాన్ని ఆచార్య వినోబా అధ్యయనం చేస్తున్నారు.

మనం దేశంలోని పెక్కు భాషలలోనే కాక జర్మన్, ఫ్రెంచ్, జపానీస్, ఇంగ్లీష్ మొదలుగా గల పెక్కు విదేశ భాషలలో కూడా ఆచార్య వినోబా పారంగతులు.

పశ్చిమ గోదావరిలో కేంద్ర వ్యవసాయ పథకం

(ఆంధ్రభూమి విలేఖరి)

ఏలూరు, జనవరి 29

పశ్చిమ గోదావరి సాంద్రవ్యవసాయ పథక ప్రగతిని పరిశీలించేందుకై నిన్న కలెక్టర్ ఆఫీసులో స్టేటులెవెల్ కోఆర్డినేషన్ కమిటీ మీటింగు జరిగింది రెవెన్యూ బోర్డు మెంబరు శ్రీ ఎం. టి. రాజు అధ్యక్షత వహించారు భారత ప్రభుత్వ ప్రతిపాదిత ప్రత్యేకాధికారి శ్రీ చావల్ ఫోర్డుఫౌండేషనుకుసంబంధించిన శ్రీ ఖీకన్ ఇంకా ఇతరరాష్ట్రస్థాయి ఉద్యోగస్థులు సభకు హాజరైనారు. సాంద్రవ్యవసాయరీత్యా ఉత్పత్తి పెంపుదల విషయములు ప్రస్తుత పరిస్థితులు, ఉత్పత్తిని పెంచుటకు ఇంకా రైతులకు కల్గజేయవలసిన సహాయవిషయములపై సభ్యులు చర్చలు జరిపారు.

బ్రిటన్‌లో కారు పార్కులు

లండన్, జనవరి 28

రద్దీ ప్రాంతాలలో మోటరుకార్లను నిలపడానికి ఉపయోగపడే కార్ పార్క్‌లను బ్రిటన్‌లో రెండు సంస్థలు తయారు చేస్తున్నవి ఎట్టి స్థలంలోనైనా వీటిని నిర్మించవచ్చు- ఒక్కొక్క మోటారు కారు నిలపడానికి ఉపయోగపడే నిర్మాణానికి సా 200లు అవుతుంది ఒకచోట వీటిని నిర్మించి ఇతరచోట అక్కడి నుంచి ఊడదీసి మరొకచోట నెలకొల్పుకొనవచ్చు ఉక్కు చట్రంతో నిర్మితమైనది. అవసరమయ్యే మార్పులు చేయడానికిలాయకీగా ఉంటుంది.

కృత్రిమమైన గుండెకాయ

న్యూఢిల్లీ, జనవరి 31 (పి. టి. ఐ)

జన్మతఃకలిగిన హృదయ కోశం వైకల్యాలను బాగుపరచేందుకు బోలండు దేశానికిచెందిన ఒక వైద్యుడు "కృత్రిమ హృదయా"న్ని రూపొందించారు

ప్రొఫెసరు జాన్ మోల్ అనే ఆ వైద్యుడు తమ కనిపెట్టిన కృత్రిమ హృదయ సహాయంతో చికిత్స చేయబడినవారిలో కొన్ని సంవత్సరాలు జన్మసిద్ధమైన వికారాలు కల 38 ఏళ్లల్లో విజయవంతంగా ఇప్పటికి శస్త్రచికిత్స కావించారు.

వీరి కృత్రిమ హృదయాలు కల మొదటి సమూహం బోలండులో ఉపయోగంకోరకున్నూ విదేశాలకు ఎగుమతి చేసేందుకున్నూ సిద్ధంగా ఉన్నదని బోలండుదేశపు రాయబార కార్యాలయపు ప్రకటనలో తెలియజేశారు.

రాష్ట్ర సంపరిపాలన శాఖ సీనియర్ అధికారి బ్రిటన్ పర్యటన

హైదరాబాదు, జనవరి 31 పి. టి. ఐ.

రాష్ట్రప్రభుత్వ ప్రణాళిక స్థానిక స్వపరిపాలన శాఖకు చెందిన సీనియర్ అధికారి శ్రీజి. రంగారెడ్డి బి.ఎ.ఎల్ ఎల్. బి. కొలంబో పథకం క్రింద స్థానిక సంపరిపాలనలో శిక్షణ పొందడానికి బ్రిటన్ కు వెళ్లుతున్నారు. ఈ పథకం క్రింద భారతదేశంనుండి బ్రిటన్‌కు పంపుతున్న ఇరువురు అధికారులలో ఈయన ఒకరు. మరొకరు అస్సాం ప్రభుత్వానికి చెందిన అధికారి.

చట్టరీత్యా ఏర్పాటు చేయబడిన ప్రణాళికాసంస్థల ఆదాయ మార్గాలు, పన్నుల వ్యవస్థ విషయంలో ప్రత్యేక అధ్యయనం చేయడానికి ప్రభుత్వం శ్రీ రంగారెడ్డిని ఎం. పి. చేసింది.

(శ్రీరంగారెడ్డి కడప జిల్లాకు చెందిన శ్రీ రావుబహద్దుర్ జి, సుబ్బారెడ్డి కుమారుడు ఇదివరకీయన చీఫ్ వాల్యుయేషన్ ఆఫీసర్. స్థానిక స్వపరిపాలనా శాఖ ప్రాంతీయ ఇన్‌స్పెక్టరు పదవులను సమర్థతో నిర్వహించారు.

న్యూకాలెడోనియా మంత్రివర్గం రాజీనామా

నేమీ, న్యూకాలెడోనియా, జనవరి 31 (ఎ.ఎఫ్.పి.)

దక్షిణ పసిఫిక్‌లోని ఫ్రెంచి రాజ్యమైన న్యూకాలెడోనియామంత్రిమండలి రాజీనామా ఇచ్చినట్టు నేడు ప్రకటితమైంది.

మంత్రివర్గంలో మార్పులు చేయడానికి వీలుకల్పించేనిమిత్తం ఈ చర్య గైకొన్నట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ప్రస్తుతం పారిశ్రామికోన్నతి, గనుల మంత్రిగావున్న జూ హీనిస్ కు నూతనప్రభుత్వంలో స్థానం ఉండదని విశ్వసిస్తున్నారు

వచ్చేనెల 6వ తేదీన నూతనమండలిని ఎన్నుకోవలసిఉన్నది.

భారత సైనికులకు ఉ థాంట్ ప్రశంసలు

కాంగో ఏకీకరణలో నిర్వహించినపాత్ర దేశానికి గర్వకారణమని ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 31 (పి టి. ఐ.)

కాంగో ఏకీకరణ విషయంలో కృతకృత్యులైన సందర్భంలో హర్షాన్ని తెలుపుతూ ప్రధాని శ్రీ నెహ్రూకు సందేశాన్ని పంపినందుకు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ ఆయనకు అభినందనలు తెలిపారు.

సమితికి సంబంధించిన అందరి సహాయ సహకారాల వల్లనే ఇది (కాంగోవిలీనీకరణం) సాధ్యమయిందని. ఈ సందర్భంలో తాము జనరల్ పాత్రేమ్‌చంద్, బ్రిగేడియర్ నరోనా, వీరులైన వారి పైనికులకు ప్రత్యేకంగా నివాళులర్పించకోరుతున్నామని ఉ థాంట్ తాను శ్రీ నెహ్రూకు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

"మా ప్రయత్నాలతో, కాంగో చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభం కాగలదని మీతో పాటు మేము కూడా ఆశిస్తున్నాము. గత సంఘటనలవల్ల కల్గిన గాయాలు క్రమంగా మాని, శాంతి అభివృద్ధులతో కాంగో ప్రజలకు న్యాయం చేకూరి మాతనశకం ఆరంభం కాగలదని ఆశిస్తున్నాము" అని కూడా ఆ సందేశంలో ఉంది.

ఇరాక్ నుండి విదేశ విద్యార్థుల బహిష్కరణ

కైరో, జనవరి 31 (రాయిటర్)

మధ్యాంతర పరీక్షలకు హాజరు కాలేదన్న నెపంపై ఇరాక్‌కు చెందిన 1500 మంది విద్యార్థులను పాఠశాలల నుండి తొలగించాలని ఇరాక్ ప్రభుత్వం ఉత్తర్వులు చేసిందని. బాగ్దాద్ నుండి వెలువడుతున్న అధికార వార్తా పత్రిక "అల్ అహ్రామ్" నేడు ప్రకటించింది.

సమ్మెలో పాల్గొన్న కారణంచేత ఈ విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని ఆ పత్రిక తెలిపింది.

ఫిల్ములకు ప్రభుత్వ బహుమతులు

న్యూఢిల్లీ, జనవరి 31

భారత ప్రభుత్వపు ఫిల్ముల డివిజన్ చిన్న ఫిల్ములను చాలా వాటిని తయారు చేస్తున్నది. ప్రైవేటు నిర్మాతలతో ఒప్పందం చేసుకొని వారి ద్వారా గూడా వాటిని తయారు చేస్తున్నది.

ఒప్పందంమీద ప్రైవేటు నిర్మాతల తయారు చేయబడిన ఫిల్ముల ప్రస్తుతం ఫిల్ముల డివిజను "నిర్మాత"గా చూపడం జరుగుతున్నది. ప్రైవేటు నిర్మాతల ద్వారా ఫిల్ముల డివిజన్ తయారుచేసిన డాక్యుమెంటరీలు, విద్యా సంబంధమైన ఫిల్ముల విషయంలో, నిర్మాతకు ఉద్దేశించబడిన బహుమతులు, రొక్క బహుమతితోసహా వాటిని తయారు చేసే ప్రైవేటు నిర్మాతకు యివ్వాలని భారత ప్రభుత్వం యిప్పుడు నిర్ణయించిందని రేడియో, సమాచార మంత్రిత్వశాఖ ఈరోజున ప్రకటించింది

చక్కని డాక్యుమెంటరీ ఫిల్ములను తయారుచేసే నిర్మాతకు దినిపల్లన సోర్సిత్సాహం లభించగలదని ఆశించవచ్చును.

1962 క్యాలండరు సంవత్సరంలో ప్రజలకు చూపటానికిగాను అనుమతించబడిన ఫిల్ములను, ఈ సంవత్సరంలో యిస్తబడే బహుమతులకొరకు పోటీకి సంపవచ్చును. పెట్టుబడిదార్ల పేర్లు ఎలావున్నప్పటికీ 1962లో ప్రదర్శనానుమతి పొందిన ఫిల్ములకు గూడా ఈ నిర్ణయాన్ని అనువర్తిస్తుంది.

గౌలిగూడ టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి విస్తరణ

కోటిరూపాయల వ్యయంతో దేశంలో కెల్లా పెద్ద కార్యాలయంగా మార్పు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 31

గౌలిగూడ వద్ద కొత్త టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి తోలిదశ వచ్చే మార్చి నెల మొదటివారంలో ప్రారంభ మవుతుంది. మూడువేల లైన్లకు కనెక్షన్ ఇస్తారు.

జిల్లా మేనేజర్ (టెలిఫోన్స్) శ్రీ ఎస్. జి. కె. రెడ్డి నేడు పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ పై సమాచారం తెలిపారు

వచ్చే జూన్ నెలలో రెండువేల లైన్లకు కనెక్షన్ ఇవ్వటంతో, ఈ కొత్త ఎక్స్‌ఛేంజ్ పూర్తిగా ప్రారంభమవుతుంది. అప్పుడు పాత ఎక్స్‌ఛేంజి(1938 సంవత్సరానికి పూర్వంప్రారంభించారు) వాడకం వుండదు

ఈ కొత్త ఎక్స్‌ఛేంజికి మారు లక్షల రూపాయలు వ్యయ మవుతుందని. శ్రీ రెడ్డి అన్నారు ఒకేసారి ప్రారంభించటం మూలాన ఇది దేశంలో కెల్లా పెద్ద టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి కాగలదనిఅన్నారు కొత్త ఎక్స్‌ఛేంజి ప్రారంభం కావటంతో ప్రస్తుతం అమలులేని నిజాంరాష్ట్ర ఎక్స్‌ఛేంజితోగల కనెక్షన్‌ను కట్ చేయటం జరుగుతుంది.

ఈ కొత్త ఎక్స్‌ఛేంజి పూర్తిగా ప్రారంభంలో కొత్తగా కనెక్షన్ కోరుతున్న అపేక్షలను లభ్యం కాగలదని జిల్లా మేనేజర్ ఆశాభావాన్ని అభివ్యక్తీకరించారు.

ఈ సంవత్సర కాలంలో సైఫాబాద్ ఎక్స్‌ఛేంజి క్రింద ప్రస్తుతం వున్న 3900 లైన్ల నుండి 4.500 లైన్లవరకు పెంచాలని సంకల్పించినట్లు శ్రీ రెడ్డి ప్రకటించారు. సికింద్రాబాద్ ఎక్స్‌ఛేంజి క్రింద ప్రస్తుతంవున్న 3,200 లైన్లను 4 వేల వరకు పెంచాలని కూడా సంకల్పించినట్లు ఆయన ప్రకటించారు.

గౌలిగూడా ఎక్స్‌ఛేంజి అధునాతన పరికరాలతో కూడుకున్నదనీ ఇండియన్ టెలిఫోన్ పరిశ్రమ వారే దీన్ని తయారు చేశారనీ శ్రీ రెడ్డి తెలిపారు.

5 వేల టెలిఫోన్ లైన్లు గల ఈ ఎక్స్‌ఛేంజికి 9,500 మైళ్లు కేబుల్ కండక్టర్స్ అమర్చటం జరిగిందనిఅన్నారు. కేబుల్ అమర్చే పని చాదాపు పూర్తి అయిందనీ, మిగతా పని కూడా త్వరలో పూర్తి కాగలదని శ్రీ రెడ్డి తెలిపారు.

టెలిఫోన్ నెంబర్ల మార్పు

గౌలిగూడ ఎక్స్‌ఛేంజి ప్రాంతంలోని టెలిఫోన్ చారులకు కేటాయించిన నెంబర్లు ప్రస్తుతం నాలుగు డిజిట్లు కలిగి వున్నాయనీ ("4" "5"తో ప్రారంభం మూడు డిగిట్లు "8" తో ప్రారంభం) శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

కొత్త ఎక్స్‌ఛేంజి ప్రారంభంమైనప్పుడు, టెలిఫోన్ నెంబర్లు 5 డిజిట్లు కలిగి వుంటాయనీ "4"తో ప్రారంభ మవుతుందని ఆయన తెలిపారు.

ఈ పద్ధతి సైఫాబాద్ సికింద్రాబాద్ ప్రాంతంలోని టెలిఫోన్ నెంబర్లకు వర్తిస్తుందని అన్నారు.

ఈ నెంబర్లను మార్చుటం కాగానే కొత్త నెంబర్లను తెలిపే డైరక్టరీని టెలిఫోన్ చారులకు జారీ చేయబడుతుందని జిల్లా మేనేజరు అన్నారు. మూడవ పంచవర్ష ప్రణాళిక అంతాని కల్లా ఉభయ నగరాలలోని మూడు ఎక్స్‌ఛేంజీలు 20 వేల లైన్లు కలిగి వుండగలవని శ్రీ రెడ్డి తెలిపారు.

ఢిల్లీ, కలకత్తాలమధ్య ఆటోమెటిక్ టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి

వచ్చే అక్టోబరు నెలాఖరుకల్లా ఏర్పాటు

బొంబాయి, జనవరి 31 (యు.ఎన్.ఐ)

ఢిల్లీ, కలకత్తా. మధ్య వచ్చేఅక్టోబరు నెలాఖరుకల్లా ఆటోమెటిక్ టెలిఫోన్ ఎక్స్‌ఛేంజీలను ఏర్పాటుచేయడం జరుగుతుందని బొంబాయి టెలిఫోన్స్‌జనరల్ మేనేజర్ నేడు ఇక్కడ తెలిపారు.

జాతి విచక్షణా విధానాన్ని సమూలంగా రూపుమాపాలి

సమితి ఉపసంఘంచే ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదం

ఐక్యరాజ్యసమితి జనవరి 31 (పి.టి.ఐ)

అన్ని రూపాలలోని జాతి విచక్షణ విధానాలను రూపుమాపాలని మైనారిటీ వర్గాల రక్షణ, విపక్షతా నివారణ ఉపసంఘం నిన్న ఒక ముసాయిదా ప్రకటనను ఏకగ్రీవంగా ఆమోదించింది.

అన్నిరకాలైన తమజాతి అధికమైనదనే భావాలనుంచి జనించిన వివక్షతల కాండలమకూడా ఈప్రకటనలో ప్రస్తావిస్తూ శాంతిభద్రతలకు ఈ ధోరణి ప్రమాద భరితమని పేర్కొన్నారు.

మానవహక్కుల సంఘానికి ఈ ముసాయిదా ప్రకటనను ఉపసంఘం సమర్పిస్తున్నది. కమ్యూనిస్టు చైనా తన పొరుగురాజ్యాల సరిహద్దులవద్ద జరుపుతున్న దురాక్రమణ చర్యల స్వభావాన్ని తెలిపేందుకై సామ్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరింపచేయాలనే ధోరణి అని ప్రప్రథమంగా ప్రధాని నెహ్రూ ఉపయోగించిన మాటను ఈ ప్రకటన ఉపోద్ఘాతంలో పేర్కొన్నారు

టెండరు నోటీసు

(పశువుల దానా సప్లయి)

1-4-1963వ తేదీ నుండి 31-3-1964వ తేదీ వరకు పశువుల దానా సప్లయిచేసే నిమిత్తము 25-2-63 మధ్యాహ్నం 2 గంటల వరకు పలమనేరు ప్రభుత్వ పశువుల ఫారము సూపరింటెండెంటు గారిచే సీలువేసిన టెండర్లు కోరబడినవి. షరతులు దానా షెడ్యూలుతోపాటు టెండరు ఫారముల సెట్టుకు రు. 5-10 చెల్లించి చిత్తూరు జిల్లా పలమనేరు పశువుల ఫారం సూపరింటెండెంటుగారి వద్దనుండి పొందవచ్చును

ఫారములు ఒకరివి మరియొకరికి బదిలీ చేసుకొనగూడదు.

సూపరింటెండెంటు

ప్రభుత్వ పశువుల ఫారము (పి. ఒ)

పలమనేరు

చిత్తూరు జిల్లా.

టెండరు నోటీసు

నెల్లూరు జిల్లా, కావలి తాలూకా చింతలదేవి గ్రామము సమీపమునున్న గవర్నమెంటు లైవుస్టాకు ఫారమునకు కావలసిన పశుగ్రాసము, దానా వగైరా 1-4-63 నుండి 31-3-64 తేదీ వరకు సప్లయి చేయుటకుగాను సీలు వేసిన టెండర్లు 25-2-63 తేది సాయంత్రం 3 గం. వరకు ఫారంలో తీసుకొనబడును. టెండరు చేయదలచినవారు టెండరు ఫారము యితర వివరములు సదరు ఫారము సూపరింటెండెంటువారి ఆఫీసు నుండి రు. 5-10 న.పైసలు రొక్కముగాగాని, మనియార్డరు ద్వారాగాని చెల్లించి పొందవచ్చును. యీ సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు. మరియు సదరు టెండరు ఫారములు మరివ్వరికి బదిలీ చేయుటకు వెల్లవేరవు

సూపరింటెండెంటు

గవర్నమెంటు లైవుస్టాకు ఫారము

చింతలదేవి పోస్టు

నెల్లూరు జిల్లా

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

కంట్రాక్టు కే-2 పద్ధతిని పీస్ వర్క్ టెండరు ప్రకటన

వరుస క్రమం	పని పేరు	అంచనా విలువ	ఇయర్నెస్ట్ మనీ	టెండరు డాక్యుమెంటు ఫీజు	పని పూర్తి చేయు కాలం
1.	హైదరాబాదులోని లాలాపేటలో సమీకృత పాలప్రాజెక్టు ముఖ్య డయిరీ భవనం నిర్మాణం	10-18 లక్షలు	25,325	25.50	18 నెలలు (పద్దెనిమిది నెలలు)

2. పై తెల్పిన పనికై సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి. 1963 ఫిబ్రవరి 25వ తేదీ సా॥ 3 గంటలలోపుగా హైదరాబాదు రెడ్ హిల్సులోని సమీకృత పాలప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు అందునట్లు టెండర్లను పంపాలి అదేరోజు సా॥ 4 గంటలకు హాజరు అయిన టెండరుదార్ల సమక్షంలో పైపనికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టెండర్లను తెరుస్తారు
3. ఈ పనికి సంబంధించిన టెండరు షెడ్యూలు, స్పెసిఫికేషనులు మొదలైనవాటిని దరఖాస్తుపై టెండరుదార్లకు సరఫరా చేయబడుతాయి. అయితే పైన తెల్పిన ప్రతి టెండరు సెట్టు విలువను చెల్లించి చలానాను దాఖలు చేయాల్సి ఉంటుంది

మేజర్ హెడ్: U రెమిటెన్సీ

మైనర్ హెడ్: III ఇతర చెల్లింపులు టెండరు మరియు షెడ్యూలు ఫారాల విలువకై పి.డబ్ల్యు.డి. సరఫరాచేయవచ్చు.

ఇందులో అమ్మకం పన్ను కలసి ఉంది. ఎట్టి పరిస్థితిలోనూ యీ మొత్తాన్ని వాపసు చేయబడదు.

4. 1963 ఫిబ్రవరి 10వ తేదీ లోపుగా హైదరాబాదు రెడ్‌హిల్స్‌లోని సమీకృత పాలప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు టెండరు పత్రాలకై దరఖాస్తులను పంపాలి. ఆ తేదీ తర్వాత వచ్చే దరఖాస్తుదారులకు టెండరు పత్రాలు ఇవ్వబడుతాయని హామీ ఇవ్వలేము 1963 ఫిబ్రవరి 15వ తేదీ నుండి 1963 ఫిబ్రవరి 23వ తేదీ వరకు యీ కార్యాలయంలో టెండరు పత్రాలు లభిస్తాయి
5. ఈ శాఖ సరఫరాచేసే నిర్ణీత ఫారంలోనే టెండర్లను దాఖలు చేయాలి. సీలు వేసిన కవరులో టెండర్లను పంపాలి కవరుపై "టెండరు" అని స్పష్టంగా వ్రాయాలి.
6. పైన తెల్పిన బయానా మొత్తాన్ని దిగువ వద్దు క్రింద ట్రజరీలో జమచేసి చలానాను టెండరుతోపాటు జత చేయాలి.

మేజర్ హెడ్:- టి డిపాజిట్ అడ్వాన్సులు పార్టు II వడ్డీలేని అడ

శాస్త్ర సమన్వయం రణనాదు అవసరం

గుంటూరు వేదపాఠశాల ద్వితీయ వార్షికోత్సవ సభలో ఆస్థానకవి అభిభాషణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
గుంటూరు, జనవరి 31

వేదపాఠశాల ద్వితీయ వార్షికోత్సవము, ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి శ్రీ కాళీ కృష్ణాచార్యులుగారి అధ్యక్షతన జరిగింది. నగరంలో నివసించు సంస్కృత పండితులు, కవులు ఈసభకు విచ్చేశారు.

ఆగదురువు శ్రీ శంకరాచార్యులు గారి పూజ అనంతరం పాఠశాల విద్యార్థులు వేద ప్రవచనం గావించారు. పాఠశాల కులపతి శ్రీ చొప్పల్లి సూర్యనారాయణ అవధానిగారికి పాఠశాల కమిటీ అధ్యక్షులైన డాక్టరు కె. కృష్ణమూర్తి నూతన వస్త్రాలను బహూకరించారు. ఉపాధ్యక్షులు శ్రీ వి ఉమామహేశ్వరరావు స్వాగత వచనాలు పలికి; సంస్థకు సంబంధించిన విశేషాలను తెలియజేశారు.

సభాధ్యక్షులు ఆస్థానకవి గారు మాట్లాడుతూ, దేశంలో అర్ష సంప్రదాయం, క్షీణిస్తున్న ఈకాలంలో వేదపాఠశాల నొకదానిని ఇక్కడ నెలకొల్పి జాతిలో వైదిక ధర్మోద్ధరణకై కృషి చేయటం తమకు చాలా ఆనందదాయకంగా ఉన్నదని. ఈ పాఠశాల దినదినాభివృద్ధికి రావటానికి ప్రజలు, ముఖ్యంగా డాక్టరు కె. కృష్ణమూర్తి గారు శ్రీమంతులు గట్టిగా కృషిచేయాలనీ అన్నారు.

ఆయన ఇంకనూ మాట్లాడుచూ, బహు శాస్త్ర సమన్వయ దృష్టితో వేదాభ్యాస ప్రాశస్త్యాన్ని నిరూపణ చేస్తూ, వేదాలు చదివిన విద్యార్థులు తద్భాష్యంగూడ చదువాలనీ, అందుకు సంస్కృతభాషాసముపార్జన అత్యావశ్యకమని, పెద్దలెల్లరు సంస్కృతభాషాభిరుచిని పెంపొందించుకొని, తమ పిల్లలకు సంస్కృత భాష చెప్పించాలనీ సంస్కృత భాషా వ్యాప్తియే తమ జీవిత లక్ష్యమనీ, ఆ కార్యనిర్వహణలో తమకు ఎల్లరూ సహకరించాలనీ. అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఓరియంటల్ స్కూళ్ల ఇన్స్పెక్టరు శ్రీ చివుకుల మార్కండేయ శాస్త్రిగారు సభను ప్రారంభిస్తూ, తమ తమ వృత్తులలో నుండియు, అనేకమంది ఈ వేదపాఠశాలలో చేరి వేదాలు నేర్చుకొనటం తమకు చాలా సంతోషంగా ఉన్నదనీ, అవకాశమున్నట్లయితే తామూ వేదాధ్యయనం చేయుదుమని అన్నారు. విజయవాడ వంటి పెద నగరాలలో గూడా ఆస్తిక మహాశయులు కొందరు గుంటూరులో మాదిరిగా వేద పాఠశాలలను నెలకొల్పి వానిని నడపాలనీ. ఇతర నగరాలకు గుంటూరు నగరం ఈ విధంగా ఆదర్శ ప్రాయంగా నిల్వనందులకు తాము సంతోషిస్తున్నామని అన్నారు.

శ్రీ జమ్మలమడక మాధవరాయ శర్మగారు గంభీరోపన్యాసం గావిస్తూ, అధ్యయన ప్రయోగం గూర్చి వివరించారు. మన్యుసూక్తంతోపాటు, అధ్యయనం గూడ అంతశ్శత్రు నిబర్హణ, బహిశ్శత్రు నిబర్హణ గావించి ఇహమాత్ర ఫలప్రాప్తి నొసంగునని అన్నారు. "అభిషేకప్రియశ్శివః" అన్నటు ఈశ్వరుడు అభిషేక మాత్రాన ప్రసన్నుడగుతాడనీ, సమాధమకం చెప్పిన విద్యార్థుల దరూ ఈర్ష్యాభిషేకమొనర్చి పరమేశ్వరుని కృపకు పాత్రులవుతారనీ ఆయన అన్నారు.

వేదమంత్రమంతయు యజ్ఞయాగాది కర్మస్వరూపమై యున్నదనీ, విశ్వాన్తర్యామి మూర్తియగు రుద్రుడు మంగళ స్వరూపుడనీ అభిషేకంద్వారా రుద్రుని తృప్తిపరచినట్లయితే దేశంలోని విద్రోహక శక్తులు నశించటమేగాక, పరదేశదురాక్రమణగూడ ఆగిపోతుందని. సమకంలో తుదిన పేర్కొనబడిన మంత్రంలో విశ్వవ్యాపకుడైన రుద్రుని అనంతరూపగుణ విశేషాలు అవగతం కాగలవని శర్మగారన్నారు.

మంత్రోపాసనలో వాచికం కన్నా మానసిక జపం చాలా ఉత్తమోత్తమమైనదనీ, మానసికజపం ద్వారా మంత్రసిద్ధిని గడించి మంత్రస్వరూపులు కాగలరని, మంత్రోపాసనా విధానం గురుమూలంగానే నేర్చుకోవాలనీ శ్రీ శర్మగారన్నారు.

కార్యదర్శి శ్రీ గుండు కృష్ణమూర్తి వందన సమర్పణ గావించారు (స్వ వి)

ఫిలిప్స్ టాల్బట్ న్యూఢిల్లీ చేరిక

న్యూఢిల్లీ జనవరి 31 (పి టి ఐ)

అమెరికా విదేశాంగ శాఖలోని సమీప ప్రాచ్య, ఆగ్నేయ సియా వ్యవహారాల ఉపమంత్రి ఫిలిప్స్ టాల్బట్ నేడు ఇక్కడకు వచ్చారు

అమెరికా రాయబారి నూతన నివాసమైన "రూజ్వెల్ట్ హౌస్"కు ప్రారంభోత్సవంచేసే సమయంలో అమెరికా ప్రభుత్వం తరఫున హాజరవడానికై ముఖ్యంగా ఆయన ఇక్కడకు వచ్చారు కానీ కాశ్మీర్ సమస్యతో సహా ఉభయదేశాలకూ సంబంధించిన పెక్కు విషయాలపై సంప్రదింపులు జరుపుతాము" అని ఆయన సమాధానమిచ్చారు.

భారత, పాకిస్తాన్ సమస్యలపై సంప్రదింపులు జరుపుతారా అని ప్రశ్నించగా, "ఏ విషయాన్ని మినహాయించడం జరుగుతుందనుకోను" అని ఆయన సమాధానమిచ్చారు.

కానీ ఇక్కడినుంచి తిరిగి వెళ్ళేప్పుడు పాకిస్తాన్‌లో ఆగుతానని ఆయన అన్నారు. అయితే పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌ను కలుస్తానని గట్టిగా చెప్పలేనని ఆయన అన్నారు.

వర్ధమాన దేశాలకు బల్గేరియా సహాయం

సోఫియా, జనవరి 31

యూరప్, ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాలలో అనేక రాజధాని నగరాలకూ పట్టణాలకూ పథకాలు తయారు చేయడానికి బల్గేరియన్ నిర్మాతలు ఒప్పందాలు చేసుకున్నారు.

అతి స్వల్ప కాలంలో బల్గేరియా చెందిన ప్రజా పబ్లిక్‌లో నిపుణులు పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు నిర్మించింది గిసిలో బల్గేరియన్ నిపుణులు ఒక భూగర్భ జలవిద్యుత్ కేంద్రమూ ఒక ఆటోట్టు నిర్మించారు. ఆనేక పారిశ్రామిక సంస్థలు నెలకొల్పడంలో తోడ్పడతారు మూలి రిపబ్లిక్ బల్గేరియను నిపుణులు ఒక ఆసుపత్రికూ ఒక విద్యుత్ కర్మాగారానికీ పరిపాలనా భవనాలు నివాస గృహాలు, మాంసం నిలువచేసే ఒక గృహం ఒక ప్రభుత్వ క్షేత్రం ఒక పాల కేంద్రం ఒక పెద్ద హోటల్. ఒక స్టేడియం వీటికి పథకాలు తయారు చేస్తున్నారు ఇక్కడ కూడా వారు రాజధాననగర భవనాల నిర్మాణానికి పథకాలు తయారు చేసున్నారు సూడానులో ఎండు ఉల్లిపాయల ఫాక్టరీ, రెండు పెద్దపశుగ్రాసం కేంద్రాల నిర్మాణానికి ఒప్పందం కుదిరింది. బల్గేరియన్ యంత్రాలను ఒక లెక్కల్ మోటారు కర్మాగారంలో అమర్చడానికి భారత దేశంతో ఒక పథకం జరిగింది.

బల్గేరియా పిలోనులో ఒక రిఫ్రిజిరేటింగ్ కేంద్రం, నియట్ నామ్‌లో ఒక గ్లూకోస్ ఫాక్టరీ రుమేనియా యుగోస్లావియా. ఆల్జీరియాలలో కొన్ని ఫాక్టరీలనూ నిర్మిస్తుంది.

సోఫియాలో కార్మికుల శిక్షణకు ప్రత్యేక సంస్థలు

సోఫియా, జనవరి 31

సోఫియాలోని కర్మాగారాలకు చెందిన 120 000 మంది కార్మికులు, టెక్నిషియన్లు ఇంజనీర్లు యీ ఏడాది తమ జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని పెంపొందించుకుంటున్నారు 4350 స్టడీ సర్కిల్సూ 19 ప్రజా విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయబడ్డాయి. అగ్రగామి కార్మికుల జ్ఞానాన్ని యితరులకు అందివ్వడానికీ, సాంకేతిక విజ్ఞానాన్ని వ్యాప్తిచెయ్యడానికీ చాలా పాఠశాలలు నెలకొల్పబడ్డాయి.

అనేక కర్మాగారాలలో వివిధ వృత్తులకు సంబంధించిన సాంకేతిక తరగతులు నడపబడుతున్నాయి. అనేక ఇతర పద్ధతుల్లో కూడా సాంకేతిక శిక్షణ యివ్వబడుతుంది.

విమానంకొనడానికి సరిపోయే మొత్తం విరాళమివ్వాలి

గుంటూరు జిల్లా ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
గుంటూరు, జనవరి 31

"ఇప్పటికి మీరిచ్చిన 25 లక్షల 50 వేలతో పూర్తిగా ఒక్క విమానమయినారాదు. రెక్కలు, పైర్లు మాత్రం వస్తవి కనీసం ఒక్క విమానానికి సరిపడే సొమ్ము ఇస్తే మీ గుంటూరుజిల్లా పేరు పెడదాం దానికి బాగుంటుంది. అలా చించుకొనండి అయినా మీ జిల్లాకు పెట్టిన కోటిరూపాయలు టార్గెట్‌లో ఇంకా సగమివ్వాలి. అదిఅయినామార్చి ఆఖరులోగా చూడండి. "అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గాంధీ పార్కులో తమ్ము తులాభారం తూచిన సందర్భంలో మాట్లాడుచు 50 వేల జనాన్ని ఉద్దేశించే ఉద్ఘాటించారు

ఈ తులాభార ఘట్టం ఇంతవరకు గుంటూరుజిల్లాలోనేగాక మహరాష్ట్ర మొత్తంమీద ఇదే ప్రథమంగావటంతో జిల్లా నలుమూలల నుంచి ఉత్సాహాన్ని వీక్షించటానికి వేలాది ప్రజలు సభకు హాజరయినారు నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పుర ప్రముఖులు ఎచ్చారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ సభాధ్యక్షత వహించారు

రాష్ట్రమ్యునిసిపల్ శాఖామాత్యులు ఆలపాటి వేంకటరామయ్య ఈ కార్యక్రమ నిర్వహణ భారాన్ని పూని జయప్రదంగా నడిపించారు. శ్రీ కామరాజనాడార్ వయస్సు 61 సంవత్సరాలుగా జట్టి 61 వేల రూపాయలతో దుడ నిర్మించారు దాన్ని వేలం వేయగా జూట్ మిల్సు పొగాకుయిటరు శ్రీ భువాల్క 71 వేలకు కొన్నారు. సంజీవరెడ్డిగారి వయస్సు 50 సంవత్సరాలు కాబట్టి 50 వేల విలువ రూపాయల దండ నిర్మించారు. దాన్ని వేలం వేయగా శ్రీ దలిలాల్ భువాల్క 60 వేలకు కొన్నారు, ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారిని 55 వేల రూపాయల దండతో మాలాలంకృతులను గావించారు. సభలో శ్రీ చిలువూరి శేషయ్యగారు 116- కల్లూరి వెంకట్రావు రు 500 శ్రీయుతులు నాగిరెడ్డి. గురవారెడ్డి గారలు చెరొక 116 ఇచ్చారు ఇంకను అటువేరొందరు గూడాఇచ్చారు.

అనంతరం శ్రీ సంజీవరెడ్డి గారిని రెండుసారులు తూకం వేయగా 9లక్షల 61 వేయ్యి వచ్చింది ఇప్పటి వరకు జిల్లా మొత్తం మీద రు 15 లక్షలు రక్షణ నిధికివసూలు కాగా ఈరోజు సభలో వచ్చిన మొత్తం రు. 10 లక్షల 50 వేలు గుంటూరు డివిజన్‌లో రు. 5,38 793, నరసరావుపేట డివిజనులో రు, 4,50,014 తెనాలి డివిజనులో 1,24,430. ఒంగోలు డివిజనులో 1,02 978. వసూలైనవి,

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుచుండగా కామరాజ్ నాడార్ సుమద్రాసురాష్ట్రానికి కిరీటంలేని చక్రవర్తిలని, ఈనాడు అయనకు వేసిన 61 వేలరూపాయలదండను అయన ఏమరాష్ట్రానికి తీసుకొనివెళ్ళి అచ్చట జాతీయరక్షణనిధికి జమకట్టుకోవచ్చునని అన్నారు, మనజిల్లాలో ఇప్పటికే దాదాపు రు. 26 లక్షలు వసూలయినవనీ, ఈ రాష్ట్రం మొత్తంలో మన జిల్లాదే అగ్రస్థానమనీ, కానీ ఈమొత్తం వసూళ్ళువిషయంలో శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారికృషీ, శ్రమప్రశంసార్హమైనదనీ, అయన అభినందనీయులనీ అన్నారు. ఒంగోలులో ప్రతిపాదనల ఫలితం ఎలా వున్నా అత్యవసర పరిస్థితి కారణంగా ఏర్పడిన కార్యక్రమం మాత్రం పిక్నిరామంగా సాగించాలనీ శత్రువు మనపైన కన్ను వేయలేనట్లుగా మనకార్యక్రమం విజయవంతం కావాలనీ అన్నారు. మనకున్నచిన్న అవమానాన్ని తొలగించుకోవాలన్నారు. దేశంలోని సమైక్యతకు ఏ విధానా, ఏ మాత్రమూ భంగంరాకుండా చూసుకోవాలన్నారు. జాతి గౌరవ ప్రతిష్ఠలను, వాని కలుగరాదన్నారు ఆర్థికమంత్రి.

అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మాట్లాడుచూ ప్రథమంలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ వ్యక్తిత్వాన్ని, మిక్కిలి ప్రశంసించారు. పెద్ద విద్యా విశేషాలు లేకపోయినా, అనేకసంవత్సరాలుగా అన్నివిధాల విజ్ఞానాత్మకమైన మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారంటే, శ్రీ కామరాజనాడార్ వ్యక్తిత్వం ఎంతగొప్పదో అని చెప్పుకోవాలన్నారు శ్రీ సంజీవరెడ్డి.

యుద్ధప్రమాద సమయంలో చూపిన చొరవ, రాజీ పడిరిగా, సదరక పోయినా మోసకారియైన చైనాను నమ్మరాదని, కోట్లుఖర్చుపెట్టి అన్నిశాఖల విమానాలను, సయిదాలను కొని మనం సర్వసన్నద్ధంగా ఉండాలనీ, ఇంతవ్యయం అరగాలంటే ప్రజలు ఎలాంటి త్యాగాలకయినా సంసిద్ధంగా ఉండాలనీ. అయినా గుంటూరు జిల్లా వంటి శక్తివంతమైన జిల్లాలు ముందుకు వాగల్గినంతశాలం, ప్రజాశక్తి బలీయంగా ఉన్నంతకాలం మనల్ని ఏ దుర్శక్తులూ ఎదుర్కొనలేవని అన్నారు. "మనకు కావల్సింది కేవలం ధనంకాదు, ధనంలేకపోతే ప్రపంచం మొత్తంమీద ఎక్కడయినా అప్పు పెట్టాం. దీనుకొనిరాగలం అభయమేలేదు. కాని మనప్రజల్లో అన్నిశ్వాసం, శక్తి, ఉల్లాసం, కార్యదీక్ష, అన్నింటినిమించి సమైక్యత అవసరం. అదేమనకు పెట్టనికోటలు," అన్నారాయన.

అనంతరం మద్రాసురాష్ట్ర ముఖ్యమంత్రిశ్రీ కామరాజనాడార్ అరవంలో మాట్లాడుచూ, ఈనాడు మన స్వాతంత్ర్యానికి ప్రమాదం వచ్చినదనీ. ఇది రాగానే మనలోని విభేదాలన్నీ పోయి ఏకంగా నిలబడ్డామని, ఈ మంచిలక్షణం కలకాలం నిలవకపోవాలని. అప్పుడు ఏ శత్రువు మనలను కన్నెత్తిచూడడనీ, ప్రజలలో ఈనాడేర్పడిన శత్రువు పెదుర్కోవాలనే ఉత్సాహం ఇక పడలిపోరాదనీ అన్నారు

జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ కాసు వెంకటరెడ్డి వందన సమర్పణ గావించారు.

ఈ సభకుపూర్వం మధ్యాహ్నం ఎ. సి. కాలేజిలో వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులున్న సభలో ఇద్దరు ముఖ్యమంత్రులు ఉపన్యసించారు ఎ సి కాలేజి ప్రిన్సిపాల్ డాక్టరు జె బి విలియమ్సు స్వాగతం చెప్పారు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు మాట్లాడుచూ, విద్యార్థులపై వెలసిన నాటి నాయకుల ఆశలన్నీ గలవని ఈ నాడే అభివృద్ధి కార్యక్రమం ఆరంభింపబడినా, అది భావితరాల వారికేనని, పదయినప్పటికీ ఉన్నత ఆశయాలుగల్గి ఉండి, వానిని సాధించటానికి కృషి చేయాలని అన్నారు. ఎవరు ఏవృత్తిలో ఉన్నా, ఆవృత్తికి గౌరవ మర్యాదలు తెచ్చేటట్లు ప్రవర్తించాలనీ, నీతినిజాయితీలేకపోతే జీవితానికిపనాటికయినా జీవితాన్ని సంపాదించి పెడతాయనీ, వ్యక్తికి ఇవి లేకపోతే అతనికి అతన్ని సృష్టించిన దేవుడు గూడ ఏమీచేయలేడనిలన్నారు

శ్రీ కామరాజనాడార్ మాట్లాడుచూ, స్వరాజ్యమేరాకపోతే మనం ఈ ప్రాబ్లెమ్‌లను నిర్మించుకోలేమనీ. ఇప్పటి ఈ అభ్యుదయాన్ని సాధించుకోలేకపోయేవారమనీ కనుక ఈస్వాతంత్ర్య పరిరక్షణకై అందరు నడుంబిగించి అవసరమైన త్యాగాలు చేయాలనీలన్నారు

హిందూ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఏ. సుబ్బారావుగారు వందన సమర్పణ చేశారు.

నృత్య శ్రీల కళాశాలలో ప్రహ్మాండమైన విందుజరిగింది.

సుల్తానాబాద్‌లో గ్రంథాలయ స్థాపన

సుల్తానాబాద్, జనవరి 31

రిపబ్లిక్ దినోత్సవ సందర్భమున జనవరి 26వ తేదిన కరీంనగరం జిల్లా లోకల్ లైబ్రరి అథారిటి ఆధ్వర్యమున సుల్తానాబాద్ తాలూకా కేంద్ర స్థానములో శాఖా గ్రంథాలయమును స్థాపించబడెను. పారంభోత్సవ సమావేశమునకు జిల్లా లోకల్ లైబ్రరి అథారిటి అధ్యక్షులు శ్రీ బి. వెంకట రామారావుగారు అధ్యక్షత వహించిరి. సుల్తానాబాద్ సంచాయితి సమితి అధ్యక్షులు శ్రీ రాధాకిషన్ రావు వకీలుగారు జ్యోతిని వెలిగించుటద్వారా గ్రంథాలయమును ప్రారంభించుచున్నట్లు ప్రకటించిరి శ్రీ రాధాకిషన్ రావుగారు ప్రారంభోపన్యాసం చేస్తూ పూర్వము ఇచట శ్రీ వేణుగోపాల ఆంధ్రభాషా నిలయము పేర గ్రంథాలయము స్థాపించబడి ప్రజలలో రాజకీయ చైతన్యము కలుగ జేయుటలో ఈ గ్రంథాలయము ఎంతయో సేవజేసి అదే సంస్థాపకులలో నశించిన తగాదాల మూలముగ మూసివేయబడినదనియు, అదే సందర్భమున ఇచట ప్రజలు ఇంత చక్కటి ఈ గ్రంథాలయ భవనమును నిర్మించుకొన్నారనియు అట్టి భవనములోపాటు ఆనాటి గ్రంథాలయ ఆస్తిని కూడ ప్రస్తుతం స్థాపించబడు శ్రాంచి, గ్రంథాలయానికి యిచ్చుచున్నందుకు హర్షమును ప్రకటించారు. శ్రీ వి. రామచంద్రరావు వకీలు శ్రీ వేణుగోపాలరావు శ్రీ సర్వయ్య మున్నగు స్థానిక ప్రముఖులు మాట్లాడుతు గ్రంథాలయమునకై ఆనాడునిర్మించినభవనమును గ్రంథాలయమునకే ఇచ్చుచున్నందుకు హర్షిస్తూ వెంటనే పంచాయితీ కార్యాలయాన్ని ఇందునుండి తొలగించాలన్నారు. శ్రీ బి. వెంకటరామారావు గారు ఉపన్యసిస్తూ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ చరిత్రమ లోకల్ లైబ్రరి అథారిటీ ప్రణాళికను వివరించింది. ప్రజలందరు గ్రంథాలయ సౌకర్యమును వినియోగించి లోకల్ లైబ్రరి అథారిటీకి సహకరించి చేయవలసినన్నారు ఆనాడు నిర్మించిన గ్రంథాలయ భవనమును శ్రాంచి గ్రంథాలయమునకై బాధ్యతతో ముగ్ధమానమిచ్చుచున్నందుకు అన్నట్లు ప్రజలను అభినందించారు. లోకల్ లైబ్రరి అథారిటి కార్యదర్శి శ్రీ ఎ. రామోదరరావు మరియు పురప్రముఖులందరు పాల్గొన్నారు.

అమెరికాలో మూడు విమాన ప్రమాదాలు

న్యూయార్క్, జనవరి 31

అమెరికా సైనిక శాఖకు చెందిన రెండు విమానాలు, మరొక విమానం నిన్నటి దినం హుటాహుటాయిగా ఈ విమాన ప్రమాదాలలో అయిదుగురు ప్రయాణికులు విమాన సిబ్బందికి చెందిన నలుగురు వ్యక్తులు మరణించారు.

బల్గేరియా అభివృద్ధి ప్రణాళికలో పరిశ్రమలకు ప్రాధాన్యం

సోఫియా, జనవరి 31

1962లో జరిగిన జాతీయార్థికాభివృద్ధి ప్రాతిపదికపై 1963 ప్రణాళిక తయారు చేయబడింది. 1962 ప్రణాళిక లక్ష్యాలకు మించి పూర్తి అవుతుంది ఈ పారిశ్రామికోత్పత్తి 1961లో కంటె 11 శాతం ఎక్కువవుతుంది.

1963లో జాతీయాదాయం 5.864, 760,000 లెవా అవుతుంది; అది 1960 లో కంటె 80.7 శాతం ఎక్కువ. అంటే నాల్గవ పంచవర్ష ప్రణాళిక ననుసరించి ఆర్థికాభివృద్ధి కొనసాగుతుంది జాతీయాదాయం పెరుగుదలలో 90 శాతం శ్రమ ఉత్పత్తికి పెరుగుదల వల్ల లభ్యమవుతుంది. జాతీయాదాయంలో 26.8 శాతం నిర్మాణ కృషికి, కొత్త సాంకేతిక పద్ధతులు ప్రవేశ పెట్టడానికీ అవసరమైన నిలవలకూ కేటాయించ బడుతుంది.

1963 లోజాతీయార్థికాభివృద్ధికై 1680 మిలియన్ లెవా పెట్టుబడి పెట్టడమవుతుంది, పరిశ్రమల అభివృద్ధికి 549.8 మిలియన్ లెవా కేటాయించబడుతుంది. 92మిలియన్ లెవా రవాణా కమ్యూనికేషన్ల అభివృద్ధికీ 14 మిలియన్ లెవాకు పైగా వ్యాపారం, కొనుబడులకూ 82.3 మిలియన్ లెవా ప్రజల జీవన, సాంస్కృతిక ప్రమాణాల అభివృద్ధికీ ఖర్చు చేయబడుతాయి.

జాతీయాదాయంలో 73.7 శాతం వస్తువాడకానికీ వినియోగమవుతుంది. జీవితావసరవస్తువుల అమ్మకం బాగా ఎక్కువవుతుంది.

మొత్తం పారిశ్రామికాభివృద్ధిలో విద్యుచ్ఛక్తి లోహపరిశ్రమల వృద్ధి 20 శాతం, యంత్రనిర్మాణం, రసాయనిక పరిశ్రమల వృద్ధి పెరుగుదల 30 శాతమూ వుంటుంది.

1963లో నిత్యవినియోగ వస్తువుల వృద్ధి నాల్గవ పంచవర్ష ప్రణాళికలో యీ ఏడాదికి నిర్ణయించబడిన దాని కంటె 192 మిలియన్ లెవా ఎక్కువ అవుతుంది.

1963లో మొత్తం పారిశ్రామికోత్పత్తి 8,135 200 000 లెవా అవుతుంది. 1962తో పోల్చి 70 శాతం ఎక్కువ ధాన్యం, 40 శాతం ఎక్కువ ధాన్యపు పశుగ్రాసం, 44శాతం ఎక్కువ పంచదార, దుంప వండించ బడతాయి. 1963 లో గ్రామీణ ఆర్థిక రంగాలలోనూ, అటవీరంగాలలోనూ సుమారు 472 మిలియన్ లెవా పెట్టుబడి పెట్టబడుతుంది. ఈ సొమ్ములో సుమారు 20 శాతం (సుమారు 99 మిలియన్ లెవా) ఇరిగేషన్‌కూ, నీటిపారుదలకూ వినియోగించబడుతుంది.

1963 లో విదేశ వాణిజ్యం 1962 లో కంటె 10.6 శాతం పెరుగుతుంది.

ప్రజల భౌతిక వసతిమం, వారికి విద్య, వైద్య సహాయం, సంస్కృతీ-వాటి అభివృద్ధికై చాలాడబ్బు కేటాయించబడింది.

ఇండియా పైచైనా దాడి నిర్హేతుకం

నేపాల్ పత్రిక వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 31

చైనా పుత్తపుణ్యానికి ఈసరిహద్దు సంఘర్షణను తెచ్చి పెట్టినదనీ, అన్యాయంగా అనేక అమూల్యమైన జీవితాలు నాశనమైనాయనీ నేపాలులోని కామన్ ఆనేపత్రిక సంపాదకీయ వ్యాఖ్యలో పేర్కొన్నది.

చైనా సరిహద్దు రక్షణదళాలు ఆత్మరక్షణకోసం కాల్పులు జరిపారనడం శుద్ధ అబద్ధమనీ, సరిహద్దు రక్షణదళాలు అనేకమంది భారతదేశం యొక్క ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోనికి చొచ్చుకురావడం ఎలా సంభవమనీ, ఆత్మరక్షణ పేరుతో భారతదేశంలో పట్టణాలను స్వాధీనపరుచుకోడం జరిగిందనీ ఆ సంపాదకీయంలో చెల్లడంచబడింది.

సైనికుల ప్రయోగ చర్యలు యిరవై రంగాలలో కీర్తిప్రతిష్టలను కూడా దెబ్బతీయగలవని పత్రిక చైనాను హెచ్చరించింది. ఆ సంపాదకీయంలో యింకా యిలా వుంది. "కొలంబో ప్రతిపాదనలను భారతదేశం అంగీకరించింది చైనా కూడా సూత్రప్రాయంగా అంగీకరించినట్లు కన్పిస్తుంది. అయితే ఈ సంప్రతింపులు ఎక్కడ, ఏ విధంగా జరుగుతాయి. వాటి ఫలితం ఏమిటన్న విషయాన్ని కాలమే నిర్ణయించగలదు. సంప్రతింపుల ద్వారా పరిష్కారం కుదురుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. అయితే యిప్పుడు చైనాకు జ్ఞానోదయం అయినదనీ, పుత్తపుణ్యానికి కల్పించిన ఈ సరిహద్దు సంఘర్షణ త్వరలో సంప్రతింపులద్వారా పరిష్కారం కాగలదని ఆశించవచ్చు.

బరౌనీ చమురు శుద్ధి కర్మాగారం

1963 సెప్టెంబరు నాటికి తొలి విభాగం పనిప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 31

1962 అక్టోబరులో అనిదంపూర్వంగా పర్యాలు పడినప్పటికీ, వీటిలోనీ బరౌనీలో చమురుశుద్ధి కర్మాగారంలో మొదటి పదిలక్షల టన్నుల విభాగం 1963 సెప్టెంబరులో పని ప్రారంభిస్తుంది పబ్లిక్ రంగంలో నెలకొల్పబడిన యీ శుద్ధి కర్మాగారంలో రెండవ పదిలక్షల టన్నుల విభాగం 1968 వ సంవత్సరం ఆఖరుకుగాని, 1964 వ సంవత్సరారంభంలోగాని పని ప్రారంభిస్తుంది.

భారత చమురు శుద్ధి కర్మాగారాల వార్షిక నివేదిక అంచే 1961-62 వ సంవత్సరపు నివేదికలో యీ విషయాలు తెలియ జేయబడ్డాయి.

మండలాల పద్ధతిన కేంద్ర పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు పునర్వ్యవస్థీకరణ

ఫిబ్రవరి 1 నుండి కొత్త పథకం అమలు

న్యూఢిల్లీ, జనవరి 31

1963 ఫిబ్రవరి 1 నుండి కేంద్ర పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (సి. పి. డబ్ల్యు. డి) మండలాల పద్ధతిన పని చేయవారంభిస్తుంది.

ఈ కొత్త యేర్పాటు ప్రకారం, ఒరిస్సా, బిహార్ బెంగాల్, బీహార్, అస్సాం, నేఫా రాష్ట్రాలుగల తూర్పు ప్రాంతంలోని సి. పి. డబ్ల్యు. డి. కార్యకలాపాలను పర్యవేక్షించటానికి కలకత్తాలో ఎడిషనల్ చీఫ్ ఇంజనీర్ ఒకరు నియమించబడతారు, కేంద్ర పాలిత ప్రాంతాలు మణిపూర్, త్రిపుర, నిలోబార్ దీవులలో పనులు గూడా ఈయన ఆధ్వర్యం కిందనే నిర్వహించబడుతాయి

మహారాష్ట్ర, గుజరాత్, సౌరాష్ట్ర, రాజస్థాన్, వాలుగు దక్షిణ రాష్ట్రాలలోని సి. పి. డబ్లు. డి. పనులు మరొక ఎడిషనల్ చీఫ్ ఇంజనీర్ ఆజమాయిషీ కింద నిర్వహించబడుతాయి బొంబాయి లో ఈయన హెడ్ క్వార్టర్సు వుంటుంది.

ఆఫీసులు, నివాస గృహాల నిర్మాణం కేంద్రమంత్రిత్వ శాఖల కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ, ఢిల్లీలో ఒక ఎడిషనల్ చీఫ్ ఇంజనీర్ వుంటారు.

కేంద్రపాలిత ప్రాంతం ఢిల్లీలోను, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలోను కార్యకలాపాలు ఢిల్లీలోవుండే రెండవ ఎడిషనల్ చీఫ్ ఇంజనీర్ పర్యవేక్షణ క్రింద జరుపబడుతాయి. దేశంలోముఖ్య సివిల్ పనియేషన్ కార్యకలాపాలకు పథకాలు తయారు చేసేందుకు ఈయన సహాయపడతారు, కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖకు బాధ్యత వహిస్తారు

సి.పి డబ్ల్యు డి సు మండలాల పద్ధతిన పునర్యేర్పాటు చేయటం మూలంగా సరిపోలనా సామర్థ్యం పెరుగగలదు: ఢిల్లీలో అవసరంగా కావలసి వచ్చిన ఆఫీసు వసతి పొదుపు లభించగలదు.

ఇంతకు ముందునలె కేంద్ర పాలిత ప్రాంతాలకు ప్రత్యేకంగా ఎడిషనల్ చీఫ్ ఇంజనీర్ ఎవరూ వుండరు. రెండు సంవత్సరాల కిత్రం ఆహారశాఖ, తంతి తపాలా శాఖల పనుల కొరకు ప్రత్యేకంగా యేర్పాటు చేయబడినయానిట్టు విషయంలోగాని, అత్యవసరమైనట్టి విమానాశ్రయ కార్యకలాపాలను నిర్వహించటానికి గాను క్రిందటి నవంబరు నెలలో ఒక ఎడిషనల్ చీఫ్ ఇంజనీర్ క్రింద యేర్పాటు చేయబడిన నూతన మండలం విషయంలోగాని ఈ పునర్యేర్పాటు వలన మార్పేమీరాదు ఈ నూతన యేర్పాటు ఫలితంగా నలుగురు సూపరింటెండెంట్ ఇంజనీర్లు, యిద్దరు ఎడిషనల్ చీఫ్ ఇంజనీర్ల హెడ్ క్వార్టర్సును ఢిల్లీ నుండి మార్చవలసి వుంటుంది.

వెయ్యి రూపాయిల గంజాయి, సల్లమందు పట్టివేత

(స్వకీయ విలేఖరి)
విజయవాడ, జనవరి 31

నిన్న సాయింత్రం, విజయవాడ బస్టాండు యివ్ స్పెక్టరు శ్రీపార్థసారథి బర్కత్‌పూరాలో నివసించు నరసింగ సింగ్ యింటిపై దాడిజరిపి సుమారు వెయ్యి రూపాయిలఖరీదుచేసే కిలోన్నర గంజాయి, 485 గ్రాముల సల్లమందును పట్టుకొని జప్తుచేసి కేసు రిజిస్టరు చేసారు

మంగుళూరు వద్ద బ్రాక్సైట్ గనులు

మంగుళూరు, జనవరి 31 (పి టి ఐ)

అల్యూమినియం ఉత్పత్తికి ప్రధానమైన బాక్సైట్ ఖనిజం గనులు ఇక్కడికి 90 మైళ్ళ దూరంలో బక్కల్ వద్ద ఉన్నట్లు బయటపడినదని తెలుస్తున్నది. మూడు చదరపు మైళ్ళ మేరలో ఈ ఖనిజాలవిస్తారంగలదని భూగర్భ పరిశోధనా శాఖవారు తెలిపారు.

బోధనా సాధనాలుగా ఫిల్ముల ఉపయోగం

ఇండియాలో గొప్ప అవకాశం కలదని అమెరికా విద్యావేత్తల అభిప్రాయం

మద్రాసు, జనవరి 31

విద్యాబోధనకు సైన్సు ఫిలిముల

కామన్వెల్త్ వాణిజ్యం ఉమ్మడి మార్కెట్ సభ్యత్వానికి ప్రత్యామ్నాయం కాదు

కామన్స్ సభలో మాక్మిలన్ ప్రకటన

లండన్, జనవరి 31 (రాయిటర్)

కామన్వెల్త్ దేశాలతో వాణిజ్యాన్ని యూరప్ ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ సభ్యత్వానికి ప్రత్యామ్నాయంగా పరిగణించరాదని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ నేడు అభిప్రాయ పడ్డారు.

కామన్స్ సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ "మన (బ్రిటిష్) ఆర్థిక విధానంలో కామన్వెల్త్ వాణిజ్యం అత్యంత ప్రధానమైన"దని అన్నారు.

కామన్వెల్త్ సహకారంతో బ్రిటన్‌కు ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాన్ని రూపొందించడానికి ఒక కామన్వెల్త్ పథకం సమావేశాన్ని ఏర్పాటు చేస్తారా అని ఒక లేబర్ సభ్యుడు ప్రశ్నించారు.

"మన విధానాన్ని రూపొందించే టప్పుడు ఇతర కామన్వెల్త్ దేశాలతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూనే ఉండగలమని" మాక్మిలన్ సమాధానమిచ్చారు

ధర్మాబాద్ హత్య కేసులో నిందితుల విడుదల: హైకోర్టు తీర్పు

హైదరాబాదు, జనవరి 31 (వి. ఎన్. ఎస్)

హైకోర్టులో న్యాయమూర్తులు మనోహర్ ప్రసాద్, కుమరయ్యలతో కూడుకొన్న డివిజన్ బెంచి నిన్న వరస్పరం సంబంధించిన మూడు క్రిమినల్ అప్పీళ్ళలోను అంగీకరించి తీర్పు వినిపించి నిందితులు యాదగిరి గట్టయ్య యాదగిరి చంద్రయ్య, పిడుగు మల్లేశం అనువారికి హత్యానేరం క్రింద కరీంనగరం సెషన్స్ జడ్జి విధించిన జీవిత శిక్షలను రద్దు పరచారు.

ప్రాసిక్యూషన్ ప్రకారం ధర్మాబాద్ గ్రామస్థుడు నంబులాద్రి ఒక దేశీయ వైద్యుడు. ఒకటి, రెండో ముఖ్యగల నిందితులైన గట్టయ్య, చంద్రయ్యల పోరదునికి జ్వరంవచ్చి నప్పుడు నంబులాద్రిని మందు ఇమ్మని కోరారు కాని అతడు నిరాకరించాడు దానివల్ల నిందితులకు అతనితో విరోధం కలిగి వారతన్ని చంపుతామని బెదరించారు. మూడో నిందితుడు మల్లేశం కూడా ఏదో అసితగాదాలవల్ల నంబులాద్రిపై పగపూనాడు

ముగ్గురు నిందితులూ కలసి అతన్ని ఎత్తుకొని వెళ్లి హత్యచేసే ఉద్దేశ్యంతో మామూలుగా నంబులాద్రి ఏడుకొనే పొలానికి వెళ్ళారు. ఐతే అచట నంబులాద్రికి బదులు అతని కొడుకు రామస్వామి పడుకొని ఉండుట తటస్థించినది. వారతన్ని తీసుకొని వెళ్ళి, చంపి మృతదేహాన్ని ఊర చెరువుతూములో దాచిపెట్టారు. నిందితులు అరెస్టుచేయబడ తరువాత మూడోనిందితుడు మల్లేశం మెజిస్ట్రేటు యెదుట నేరాన్ని ఒప్పుకొని సంగతంతా చెప్పాడట

నేరాన్ని విచారించిన సెషన్స్ జడ్జి తమ తీర్పులో, ప్రత్యక్షసాక్ష్యం ఏదీ లేకున్నప్పటికీ పరిస్థితి ద్యోతకసాక్ష్యం, నిందితుని నేర స్వీకార వాఙ్మూలంతో కలిపి చూస్తే, ముగ్గురు నిందితులు నేరాన్ని ఋజువు పరుస్తున్నదని తెలిపారు. నిందితులవ నేరస్థులనగా నిర్ణయించి వారికి అందరికీ జన్మాంత శిక్షను విధించారు

నిందితులు ముగ్గురూ హైకోర్టులో వేర్వేరు అప్పీళ్ళను దాఖలు చేసికొన్నారు. ఒకేతడవ మూడు అప్పీళ్ళనూ వినడం జరిగింది.

న్యాయమూర్తులు తమ తీర్పులో ఈ కేసులో ఉన్నపరిస్థితి ద్యోతక సాక్ష్యం నిందితుల అపరాధాన్ని ఋజువు పరచటానికి చాలినంతగా లేదని తెలిపారు ఒక నిందితుని నేరాంగీకార వాఙ్మూలాన్ని కూడా ప్రమాణంగా తీసుకోవడానికి వీలులేదు. కారణమేమంటే కొన్నిదినాల దాకా నిందితుడు పోలీసు వారి అధీనంలో ఉన్నాడన్న విషయమూ, అటు తరువాత నేరాన్ని అంగీకరించే సమయంలో పోలీసులు అతన్ని ప్రత్యేక పరచిన సంగతీ ఒప్పుకొన్నట్టే మేజిస్ట్రేటు అతనికి ఆలోచించుకోవటానికి కాలుగంటల వ్యవధి మాత్రమే ఇచ్చారు ఈ వ్యవధి ఈ కేసులోని పరిస్థితులను బట్టి, నేరాంగీకార వాఙ్మూలం ఇచ్చికంగా జరిగిందని విశ్వసించడానికి చాలినంతగా లేదు ఇదికాక దానిలోని విషయాలను బలపరచే ఆధారం కూడా ఏమీ లేదు అని తెలిపారు.

శ్రీయుతులు అడవి రామారావు, ఇ. ఎల్లారెడ్డి, వి. ఆర్. కే. మూర్తి, అప్పీలు దారుల పక్షాన పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ ఓ. చిన్నప్పరెడ్డి అభియోక్తల పక్షాన వాదించారు.

హైదరాబాద్, జనవరి 31

హైదరాబాద్‌లో టాంక్ బండ్‌వద్దవున్న ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖలోని విక్రయ విభాగానికి అమ్మకానికై రాజా సముద్రచేపలను తెప్పించారు. ఉ. 6.30 నుండి సా 6-30 వరకు యీ చేపల అమ్మకం జరుగుతుంది.

మోటారు వాహనాలపై సర్‌చార్జి

చెల్లనేరదని హైకోర్టులో రిట్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 31

ఆంధ్ర ప్రదేశ్ మోటారు బండ్లు ప్రయాణికులు, సరకుల పన్నుల చట్టం (1961) ఆధారంగా సర్‌చార్జి చెల్లించాలని రీజనల్ ట్రాన్స్‌పోర్టు అధికారులు పంపిన ఉత్తరువులు చెల్లవని, తిరుపతిలోని బస్సు యజమాని శ్రీ రామచంద్ర నాయుడు పెట్టుకొన్న రిట్ దరఖాస్తును ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. జానిరెడ్డి అంగీకరించారు.

ఈ చట్టం క్రింద దరఖాస్తుదారుడు రూపాయకు 15 నయాపైసల వంతున సర్‌చార్జీని చెల్లించాల్సి ఉంది. సదరు చట్టం రాష్ట్రపతి ఆమోదం పొందలేదన్న కారణం చేత చెల్లవేరదంటూ హైకోర్టు కొట్టివేసిన 1956 సంవత్సరపు 29వ చట్టాన్ని చెల్లుబడి చేయడానికి తీసుకు రాబడినదని దరఖాస్తుదారు వాదించారు.

సదరు చట్టం. ఆధారంగా, చార్జీలకు సంబంధించిన అనుమతి షరతులను సవరించనిదే సర్‌చార్జీలను ప్రభుత్వం వసూలు చేయడానికి వీలులేదని. దరఖాస్తుదారు తరపున సేర్కొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జానిరెడ్డి ఈ రిట్ దరఖాస్తును అంగీకరిస్తూ రీజనల్ ట్రాన్స్‌పోర్టు అధికారుల ఉత్తరువులను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని ఆదేశించారు.

శ్రీయుతులు పి. బాబుల్ రెడ్డి, ఇ. పి. కె శిఖామణి, షేక్ సర్దార్ లు దరఖాస్తు దారుని తరపున వాదించారు.

నిధి సేకరణకు వరంగల్‌లో నృత్య ప్రదర్శనం

(ఆంధ్రభూమి విలేఖరి)

వరంగల్, జనవరి 31

ఈ నెల 28 వ తేదీన హనుమకొండ ఆర్ట్స్, సైన్స్ కళాశాలా హాలులో వరంగల్ డివిజన్ పి. అండ్. టి. జాతీయరక్షణనిధికి మిలటరీ ఆధ్వర్యాన రక్షణనిధికొరకు కుమారి రాణీబృందం వారి కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటుచేశారు. జిల్లా రక్షణ కమిటీ అధ్యక్షులు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

కార్యక్రమం ప్రార్థనతో ప్రారంభమైంది. కుమారి రాణి జాల గోపాలమాముద్దర "వరంగం," దశావతారాభినయా"న్నీ, కుమారి రాణి మాస్టర్ రమణారావులు "శివపార్వతి" "రాధాకృష్ణ" "నిళ్ళామిత్ర మేనక" దృశ్యాలను ప్రదర్శించారు. తరువాత కుమారి రాణి గ్రామీణ నాట్య భంగిమలను ప్రజానురంజకంగా ప్రదర్శించారు.

ఈ సందర్భాన మాట్లాడుతూ జిల్లా కలెక్టరు శ్రీ పి. శ్రీనివాసాచారి రక్షణ నిధి కొరకు చక్కని ప్రదర్శనలిచ్చినందుకు యువ కళాకారులనూ వీనిని ఏర్పాటు చేసిన తంతి తపాలా సిబ్బందినీ అభినందించారు.

పోస్టు ఆఫీసుల సూపరింటెండెంటు శ్రీ పి. వాసుదేవాచార్యులు సభికులకు స్వాగతం తెలిపారు, శ్రీ వేంకట రామన్ కృతజ్ఞత లర్పించారు. ఈ నాట్య ప్రదర్శన ద్వారా రక్షణ నిధికి రు. 2000- సేకరించడం జరిగింది.

గంటకు నాలుగు చిలుపలనూలు తీసే కొత్తరకం అంబర్ చర్కా

మహమ్మదాబాదు, జనవరి 31 (పి.టిఐ.)

గంటకు నాలుగు చిలపలనూలును వడకగలిగే తరకం అంబర్ చర్కాను గ్రామోద్యోగ పరిశోధన ప్రయోగశాలవారు తయారుచేశారు.

ఖాదీలోర్డు నిబంధనల ప్రకారం, ఒక చిలపనూలుకు 10 నయాపైసల వంతున చెల్లిస్తారు. ఇప్పుడు ఈ కొత్తరకం చర్కాలవల్ల ఒకమనిషి గంటకు 40 నయాపైసల వంతున సంపాదించగలుగుతాడు.

మార్కెట్‌లో అమ్మకానికి పెట్టడానికిపూర్వం సులభంగా నూలువడకడానికి వీలుగాఉండే ఈ చర్కాను ఒకదానిని త్వరలోనే ఆచార్య వినోభా భావేకు ఆమోదం నిమిత్తం పంపనున్నారు.

ఈ చరఖా ఖరీదు రు. 200 లు ఉండగలదని అంచనా వేశారు.

బంగారం, షేర్లపై అడ్వాన్సు ఇవ్వరాదన్న వార్త ఖండన

బొంబాయి, జనవరి 31 (పి. టి. ఐ.)

బంగారం పైన, షేర్లపైన అడ్వాన్సులివ్వరాదని షెడ్యూల్డు బ్యాంకులన్నిటికీ రిజర్వుబ్యాంకు ఆదేశించిందని వెలువడిన వార్తలు సత్యదూరమని పేర్కొంటూ రిజర్వుబ్యాంకు నేడు పత్రికాప్రకటన జారీచేసింది.

నేడు ఉదయం వెలువడిన పత్రికావార్త పరిణామంగా, బొంబాయి మార్కెట్ సూచెగింజల ధరలు విపరీతంగా పెడిపోయినాయి. కొంతసేపటి వరకు స్టాక్ ఎక్స్ఛేంజిపై నదీ నిష్ప్రభావం పడంది. ఇంతలో స్టాక్ ఎక్స్ఛేంజి అధికారులు రిజర్వు బ్యాంకివారిని కలుసుకొని షేర్లపైన అడ్వాన్సులివ్వడంపై అంక్ష విధింపబడలేదని ప్రకటించారు.

బ్యాంకుఅడ్వాన్సుల గురించే రిజర్వు బ్యాంకు షెడ్యూల్ బ్యాంకులకు ఎట్టి నూతన ఆదేశాన్ని జారీచేయ లేదని ప్రస్తుతం అమలులో ఉన్న విధానం గత నవంబరు మాసంలో అమలు పరచబడిందని, ధరల అదుపుదలకు రుణసౌకర్యాలు కల్పించడానికి సరియైన సమన్వయం కుదర్చడానికి ఈ విధానం అమలు పరచడం జరిగిందని రిజర్వు బ్యాంకి ప్రతినిధి అన్నారు,

ఈ విధానాన్ని అనుసరించే అక్రమ నిలువలు చేయడానికి పట్టా వ్యాపారానికి వినియోగమయ్యే పరిస్థితిబ్యాంకులు బంగారంపైన షేర్లపైన అడ్వాన్సులివ్వరాదని కోరడం జరిగిందని ఉత్పాదక కృషికి వినియోగం కానట్టయితే అట్టి అడ్వాన్సులను తిరిగి రాబట్టుకోవాలని కూడా సూచించడం జరిగిందని రిజర్వుబ్యాంకి ప్రతినిధివివరించారు,

అ సంఘం వారు తెలిపారు.

ఈ ప్రాంతంలో పత్తి నూలు గ్యాంరెట్ల వన్నెబంగారు నగలు ప్రజలు కొంటూ న్నహామీ ఉంటే తప్ప తయారు చేయడానికి నిద్రంగా లేరని కూడా ఆ సంఘంవారు తెలియజేశారు.

14 క్యారెట్ల వన్నె బంగారంతో అన్నిరకాల నగలు

ఒక నగల వర్తకునిచే ఆర్థికమంత్రికి బహూకరణ

న్యూఢిల్లీ, జనవరి 31 (పి.టి.ఐ)

పత్తినూలుగ్యారెట్ల వన్నెబంగారంతో అన్నిరకాల ఆభరణాలు తయారు చేయవచ్చునని ఢిల్లీకిచెందిన ఒక నగల వర్తకుడు ఇవాళ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయిని కలుసుకొని చెప్పాడు ఆ వర్తకుడు తన వర్క్‌షాప్‌లో చెవిపోగులు, జంకాలు, గొలుసులు మొదలైన ఆభరణాలను పత్తినూలుగ్యారెట్ల వన్నెబంగారంతో తయారు చేయించానని చెప్పి తాను తయారుచేయించిన పత్తినూలుగ్యారెట్ల వన్నెబంగారం ఆభరణాలు రెంటిని ఆర్థికమంత్రికి బహూకరించారు,

"బంగారం కంట్రోల్ గడువు పొడిగించాలి"

మధురై వర్తకుల అభ్యర్థన

మధురై జనవరి 31 పి. టి ఐ.

మధురై స్వర్ణకారులు, బంగారం వర్తకుల సంఘంవారు ప్రభుత్వానికొక విజ్ఞప్తి చేస్తూ వారిని పూర్తిగా పరిశీలనమై పోకుండా కాపాడడానికి" బంగారం నిలువలను తెలియజేయడానికి గడువును ఫిబ్రవరి 10 మండి కాస్తముందుకు పొడిగించాలని కంట్రోలు బోర్డును అభ్యర్థించారు.

తమ దగ్గర ఉన్న నిలువలలో నుండి 10 శాతం కంటె తక్కువ బంగారం అమ్మకమైనదని చిన్నవర్తకులు చాలా తక్కువ పరిమాణంలో తమ బంగారం నిలువలనుండి విక్రయించ గలిగారని

విద్యుచ్ఛక్తి 'చరాస్తి'

మద్రాసు హైకోర్టు తీర్పు

మద్రాసు, జనవరి 31 (పి.టి ఐ)

విద్యుచ్ఛక్తి "ఆస్తి" "కూర్చిదికి అనువైనది" కాబట్టి దానిని"సరుకుగా" పరిగణించాలని మద్రాసు హైకోర్టు రెండు రిట్ పిటిషన్లపై తీర్పునిస్తూ నిర్ణయించినది.

తమ తీర్పులో శ్రీ కె. వీరస్వామి విజ్ఞాన శాస్త్ర రీత్యా, అర్థశాస్త్ర రీత్యా కూడా దీని యోగానికి విక్రయించే గ్యాస్, నీరు, ఇత్యాదివాటివలెనే విద్యుచ్ఛక్తి కూడా "ఆస్తి"నని, విద్యుచ్ఛక్తిని చరాస్తిగా అమ్మడానికి వీలులేదని అనడానికి ఇప్పుడు అవకాశం లేదని అన్నారు.

శిశువైద్యులు, సంక్షేమ కార్యకర్తల మధ్య సహకారం

బలవర్ధక ఆహార సమస్యపై నగర సదస్సు సిఫారసులు

హైదరాబాదు, జనవరి 31 (పి టి ఐ)

శిశువుల ఆహారంలో మాంసకృత్తులలోపం సమస్యపై గతమూడు రోజులుగా ఇక్కడ జరుగుతున్న గోష్ఠిలో మాంసకృత్తులు ఎక్కువగాకల ఆహారపదార్థాల విలువ, వాటిని ఉపయోగించాల్సిన పద్ధతులను గురించి తల్లులకు బోధనచేసే విషయాన్ని గురించి, పోషక ఆహారపదార్థ కార్యక్రమాల అమలులో, మాతా శిశు సంక్షేమ కార్యకర్తలు శిశువైద్యులమధ్య ఇతోధిక సహకారాన్ని గురించి సిఫార్సులు చేసారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యాన, బలవర్ధక ఆహార పదార్థ పరిశోధన ప్రయోగశాలలో ఏర్పాటు చేసిన ఈ అంతర్ నిశ్వవిద్యాలయ గోష్ఠి నేటితో ముగిసింది.

పుష్టికర ఆహార పదార్థాల విషయంలో నిపుణులు చేసిన సిఫార్సులను వారు వ్యక్త పరిచిన అభిప్రాయాలను ఆయా ప్రభుత్వాలు అమలు పరిచేందుకై అంతర్జాతీయ సంస్థలకు నివేదిస్తారు,

ఈ చర్చలలో పాల్గొన్న సభ్యులు వారివారి ప్రాంతాలలో శిశుపోషణ విషయంలో అవలంబిస్తున్న పద్ధతులను గురించి సమీక్షించారు.

చాలా ప్రాంతాలలో, తల్లిపాలే పిల్లలకు చాలా కాలం వరకూ సంపూర్ణ ఆహారంగా పరిగణిస్తున్నట్టు ఈచర్చలవల్ల తేలింది

బిడ్డకు సంవత్సరం వయస్సు వచ్చిన తర్వాతనే అదనపుఆహారాన్ని ఇవ్వడం జరుగుతున్నది. ఈ విధంగా వాడుతున్నఆహార పదార్థాలలోసాధారణంగా మాంసకృత్తులు ఎక్కువగాఉన్న పదార్థాలను చేర్చడం జరుగడం లేదు.

శిశువు ఏడైనా కొద్ది అస్వస్థత కల్గినవెంటనే బిడకు యిస్తున్న ఈ కొద్దిపాటి ఆహారాన్ని తగ్గించటంలేదా పూర్తిగా మానివేయడం జరుగుతున్నది

కొన్ని వర్గాల ప్రజలలో, ఆహార పదార్థాల విషయంలో ఉన్న అపోహాలే ఈ విషయంలో ఎక్కువ ప్రాధాన్యత వహిస్తున్నాయి.

మాంస కృత్తులు ఎక్కువగా ఉన్న కాయ, పప్పుధాన్యాలు, ఈ పదమ్సులో పాల్గొన్న అన్ని దేశాలలో పుష్కలంగా లభిస్తున్నాయని, ఈ పదార్థాలతో చేసే వంటకాలు, ఈ ప్రాంతంలోని తల్లులకు కొత్తకాదని, సభ్యులు అభిప్రాయ పడ్డారు.

పుష్టికర ఆహార పరిశోధన సంస్థవారు కూడా, స్థానిక అవసరాలకు తగిన విధంగా ఇటువంటి ఆహార పదార్థాలను తయారు చేసారు.

స్థానికంగా లభ్యమయ్యే ఆహార వస్తువులతో చౌకధరలో శిశువులకు ఉపయోగించడానికి నిద్రంగా ఉండే పోషక ఆహార పదార్థాలను ఉత్పత్తి చేయడానికి, సరఫరా చేయడానికి కూడా అవకాశాలు ఈ సంస్థలో ఉన్నాయి.

పుష్టికర ఆహార పదార్థాల వాడకం, వాటి విలువను గురించి తల్లులకు వివరంగా తెలిపేందుకై శిశువైద్యులకు, మాతా శిశు సంక్షేమ కార్యకర్తలకు బలవర్ధక ఆహార విషయంలో త్వరితంగా శిక్షణను యివ్వడం చాలాఅవసరమనివారు భావించారు. ఈసందర్భంలో ప్రధానంగా గైకొనవలసిన చర్యలను గురించి వీరు పరిశీలించారు.

ఆస్పత్రులలో పిల్లలవార్డులో ఉన్న శిక్షితులైన నర్సులద్వారా, పుష్టికర ఆహారపదార్థ విషయాన్ని గురించి తల్లులకు బోధించడం వాంఛనీయమైన పద్ధతి అనివారు అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

పోషక ఆహార పదార్థాలను తయారు చేసే విధానాలను గురించి తెలియచేసేందుకై శిశువుల వార్డులలో ప్రయోగాత్మక పాకశాలలను నెలకొల్పాలనివారు సిఫార్సు చేసారు.

శిశువులకు బలవర్ధకమైన ఆహారాన్ని యిచ్చే విధానాలను, వాటి విలువలను గురించి తెలిపేందుకు శిశువైద్యులు తల్లులను స్వయంగా కలుసుకొని బోధపరచడం ఎంతో అవసరమని కూడా వారు ఈ సంధర్భంలో పేర్కొన్నారు.

పుష్టికర ఆహారపదార్థాల వాడకాన్ని గురించి ప్రచారంచేయడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమం విజయవంతం కావడానికి శిశువైద్యులు, మాతాశిశు సంక్షేమ కార్యకర్తలమధ్య ఎక్కువగా సహకార సమన్వయాలుండటం వల్ల తప్పక సత్ఫలితాలు కలుగగలవని వారు పేర్కొన్నారు.

పంచాయతీలూ, సహకార సంఘాలచే విత్తనాలపంపిణీ

న్యూఢిల్లీ, జనవరి 31

దేశంలో మేలిరకం విత్తనాలను పంపిణీ చేస్తున్న పంచాయతీలూ, సహకార సంఘాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం చేయబడుతుంది. మణుగుకు రెండు రూపాయలచొప్పున యీ సహాయం యివ్వబడుతుంది. ఈ మొత్తాన్ని కేంద్రమూ, రాష్ట్రాలూ చెరియగం చొప్పున భరిస్తాయి, తృతీయ ప్రణాళికలో మిగిలిన కాలానికి యీ సౌకర్యం వర్తిస్తుంది.

మేలిరకం విత్తనాల పంపిణీ భాధ్యతను యింతోటికంగా సహకార సంఘాలు వహించేటట్లు చూడవలసిందని భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా యీ పథకానికి అత్యధిక ప్రాధాన్య మివ్వాలని కోరడమయింది

తృతీయ ప్రణాళికాకాలంలో అదనంగా 148 కోట్ల ఎకరాల పంట భూమిలో మేలిరకం విత్తనాలు వేయాలని లక్ష్యం నిర్దేశించబడింది. తృతీయ ప్రణాళిక రెండవ సంవత్సరం ఆఖరుకు దాదాపు 32 కోట్ల ఎకరాలలో మేలిరకంవిత్తనాలతో సాగుచేయబడతాయని అంచనా.

మేలిరకం విత్తనాల పంపిణీ భాధ్యత స్వీకరించి యీ అదనపు ఆర్థిక సహాయ సౌకర్యాన్ని పంచాయతీలూ, సహకార సంఘాలూ వినియోగించుకోగలవని ఆశించబడుతోంది.

విభిన్నరకాల చెట్లకు అంటుకట్టి కొత్త ఫలజాతుల సృష్టి

సోవియా, జనవరి 31

ఒక కొత్తరకం పండును పండించడానికై ఒక పండ్ల చెట్టును యింకొక రకం పండ్ల చెట్టుతో జత కలుపవచ్చునా? ఇటీవల వరకూ ప్రపంచశాస్త్రవిజ్ఞానం దీనికి సమాధానమివ్వలేక పోయింది. ఎందుకంటె ప్రయోగాలవల్ల అదిరుజువు కాలేదు.

పండ్ల పరిశోధనాసంస్థలో బల్గేరియన్ శాస్త్రజ్ఞులు చాలకాలం ప్రయోగాలు జరిపి స్వీట్స్ చెట్టును ఏపిల్ చెట్టుకు అంటుకట్టి ఒక సంకరజాతి పండు మన్నుట్టించారు. అలాగే ఏపిల్‌ను పియర్ చెట్టుతో అంటుకట్టి రసంతోకూడిన ఒక సంకరజాతి పియర్ పండును పండించారు. అలాగే ప్లమ్ మోర్లెలో పండ్ల నుండి మిశ్రమజాతి పళ్ళు పండించారు.

తిరుమల్ గిరి నర్సింగ్ ఆఫీసర్స్ మెస్సులో దొంగతనం

(ఆంధ్రభూమిప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 31

తిరుమల్ గిరివద్ద నర్సింగ్ ఆఫీసర్స్ మెస్సులో గతరాత్రి రెండువేల రూపాయలకు పైగా విలువగల బంగారునగలు, కొన్ని వెండి వెలు, యితరవస్తువులు చోరీ జరిగినట్టు, పోలీసులకు యిచ్చిన రిపోర్టువల్ల తెలుస్తున్నది. దొంగలు మెస్సుగది తాళం బిగులగొట్టి లోపల పైవస్తువులతోవున్న సూటుకేసును దొంగిలించారు. అసిస్టెంట్ పోలీసుకమిషనర్ శ్రీ ఆర్. పి. సుబ్బారావు పర్యవేక్షణలోంద పంజాగుట్ట ఇన్స్పెక్టర్ స్టేషన్ పోలీసులు ఈచోరీని గురించి దర్యాప్తు చేస్తున్నారు.

మాక్మిలన్ ప్రసంగంపై మాస్కో రేడియో వ్యాఖ్య

లండన్, జనవరి 31 (రాయిటర్)

ఉమ్మడిమార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశంపై జరిగిన సంభాషణలు విఫలమైనందువల్ల నిప్పృహ చెందాల్సిన పని లేదని గత రాత్రి టెలివిజన్ ప్రసంగంలో ప్రధాని మాక్మిలన్ ఒకవంక అంటూనే, మరొక వంక అయనే నిరాశ చెంది అలసి పోయారని, మాస్కో రేడియో నేడు ప్రసారం చేసింది. రష్యావల్ల ఏదో ప్రమాదం వాటిల్లి గలదన్న ఊహాజనిత మైన భయంతో దానికి వ్యతిరేకంగా బయలు దేరదీసిన ఉద్యమానికి ఫ్రాన్స్ చర్యవల్ల భంగం కల్గిందని, ప్రధాని మాక్మిలన్ ఆరోపిస్తూ, రష్యా వ్యతిరేక నినాదాలనే మరోసారి నల్లించారని మాస్కో రేడియోప్రకటించినది.

సుకర్నోతో సింహళ రాయబారి సమావేశం

భారత చైనా సరిహద్దు పరిష్కార కృషికి చెందిన సమస్యలపై చర్చలు

జకార్తా, జనవరి 31 (ఎ ఎఫ్ పి.)

భారత చైనా సరిహద్దు వివాద పరిష్కార కృషికి సంబంధించిన పెక్కు సమస్యలపై ఇండొనీషియా అధ్యక్షుడు డాక్టరు సుకర్నో సింహళ రాయబారికి కె. కనగ సుందరం నేడు చర్చలు జరిపినట్టు అంటారా వార్తా సంస్థ ప్రకటించింది.

వివాద పరిష్కార మార్గాలను అన్వేషించడంలో తోడ్పడటానికై కొలంబో సభలో పాల్గొన్న ఆరు రాజ్యాల ప్రతినిధుల మధ్య ఇటువంటి సమావేశాలు జరుగుతాయని ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

వీరు ఉభయులు దాదాపు అరగంట సేపు చర్చించారు.

కళా పరిషత్తుకు ఎన్నికైన నాటకాలు

నగరంలో ప్రదర్శనకు ఏర్పాట్లు

హైదరాబాద్, జనవరి 31

ఆంధ్రనాటక కళా పరిషత్తు 23వ ప్రత్యేక మహాసభల సందర్భంగా ఎన్నిక చేసిన ఏడు నాటకాలు, ఎనిమిది ఏకాంకికలు ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం అధ్యర్యంలో హైదరాబాద్‌లో రవీంద్ర భారతి థియేటరులో ప్రదర్శించబడుతాయి. ఈ ఏడు నాటకాలను పోటీకి వచ్చిన 80 నాటకాలలోనుంచి, ఎనిమిది ఏకాంకికలను 120 ఏకాంకికలలోనుంచి ఎన్నిక చేయడం జరిగింది.

ఈ నాటక ప్రదర్శనలు 1963 ఫిబ్రవరి 9వ తేదీనుంచి 12వ తేదీవరకు రవీంద్రభారతిలో జరుగుతాయి. ఈ సంవత్సరం నాటక పోటీలలో ఇంత అధికంగా సంఘాలు పాల్గొనడం ప్రోత్సాహకరమైన విషయం. యీ నాటకాలు, ఏకాంకికలు ఉన్నత ప్రమాణంలో వుండవచ్చు ననుకుంటున్నారు. సీజన్ టిక్కెట్లు, రోజువారీ టిక్కెట్ల ద్వారా ప్రదర్శనలకు ప్రవేశం వుంటుంది.

వక్ఫ్‌బోర్డుకు కొత్త సభ్యుడు

హైదరాబాదు జనవరి 31

ఆంధ్ర ప్రదేశ్ వక్ఫ్‌బోర్డులోని సభ్యత్వానికి శ్రీసయ్యద్ అలీ రజా రాజీనామా ఇచ్చిన ఫలితంగా యేర్పడిన ఖాళీలో హైదరాబాదులోని రిటైర్డ్ చీఫ్ ఇంజనీరు శ్రీసయ్యద్ దిల్దార్ హుస్సేన్‌ను సభ్యునిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. శ్రీసయ్యద్ అలీ రజా మిగిలి ఉన్న సభ్యత్వ గడువు వరకు, శ్రీ సయద్ దిల్దార్ హుస్సేన్ సభ్యులుగా వ్యవహరిస్తారు.

ఇండోర్ సమీపంలో అగ్ని ప్రమాదం

లక్షన్నర రూపాయల విలువగల ఆస్తి నష్టం

ఇండోర్, జనవరి 31(పి.టి ఐ.)

ఇండోర్‌కు సమీపంలో గత మంగళవారం నాడు సంభవించిన రెండు అగ్ని ప్రమాదాలలో, మొత్తం లక్ష ఆరవై వేల రూపాయలకు పైగా విలువగల కలప, యితర ఆస్తులు ధ్వంసం అయినాయి.

మంత్రుల పర్యటనలు

దేవాదాయశాఖామంత్రిణి శ్రీమతి టి. యస్. లక్ష్మి ఫిబ్రవరి 4 తేదీన ఉ. 7 గం.లకు హైదరాబాదు నుంచి బయలుదేరి విజయవాడకు వెళ్తారు అక్కడ జరిగే భారత మహిళా మండలి ఉత్సవాలలో పాల్గొని ఫిబ్రవరి 5వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

* *

మునిసిపల్ పరిపాలన శాఖామంత్రి శ్రీ అంపాటి వెంకట్రామయ్య ఫిబ్రవరి 2 తేదీన సికింద్రాబాదు నుంచి బయలుదేరి బొంబాయి వెళ్తారు, అక్కడ మూడు రోజులపాటు జరిగే గృహనిర్మాణాల మంత్రుల సమావేశంలో పాల్గొని ఫిబ్రవరి 7వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

సంయుక్త సంఘం ఏర్పాటుకు సూచన

సోషలిస్టుపార్టీ విలీనీకరణ సమస్యపై పి. యస్. పి. తీర్మానం

న్యూఢిల్లీ, జనవరి 31 (పి. టి. ఐ.)

సోషలిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీల విలీనీకరణకు ఐక్య ప్రాతిపదికను సిద్ధంచేయడానికి ఉభయపార్టీల ప్రతినిధులతో సంయుక్త కమిటీని ఏర్పాటుచేయాలని ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం ఇవాళ సూచించింది.

ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం గత మూడురోజులుగా సోషలిస్టు సమైక్యతనుగూర్చి చర్చించి చివరకు ఈ నిర్ణయానికి వచ్చింది.

సంయుక్త సంఘానికి ప్రజాసోషలిస్టుపార్టీ తరఫున ఏడ్గురు సభ్యులను నియుక్తంచేస్తూ సోషలిస్టుపార్టీనికూడా పై సంఘానికి సభ్యులను నియుక్తం చేయాలని కార్యవర్గం కోరింది.

సోషలిస్టుపార్టీ మేనిఫెస్టోలో అనేక అంశాలు ప్రజా సోషలిస్టుపార్టీకి ఆమోదయోగ్యంగా లేనప్పటికీ ఉభయపార్టీల సంయుక్తసంఘంవారికి మారిన పరిస్థితులకు అనుగుణంగాను పి. యస్. పి. మేనిఫెస్టో దృష్ట్యా కూడాను అందులో కొన్ని మార్పులు చేసే అధికారమిచ్చేటట్టయితే ఆ మేనిఫెస్టో ఆధారంగా ఉభయపార్టీల విలీనీకరణ సాధ్యమేనని కార్యవర్గంవారు తమ అభిప్రాయాన్ని తెలిపారు.

ప్రజాసోషలిస్టుపార్టీ ప్రజాసంయుక్త సంఘసభ్యులుగా నియుక్తులైనవారు శ్రీయుతులు ప్రేంభాసిన్, హెచ్. వి. కామత్, సురేంద్రబాబ్‌ద్వివేది, యస్. యం. జోషి, చంద్రప్రతాప్ తివారి, చంద్రశేఖర్, యం. ఆర్. దండవతే

సోషలిస్టుపార్టీ భరత్‌పూర్ మహాసభ తమ ఎలక్షన్ మేనిఫిస్టో విలీనీకరణ జరగాలని సూచించింది.

రక్షణనిధి సేకరణకు సాంస్కృతిక ప్రదర్శనలు

అనుమతి గైకోవలసిఉంటుందని వివరణ

హైదరాబాదు, జనవరి 31

జిల్లాలలో కలెక్టరు అనుమతి గాని, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ అనుమతి గాని, హైదరాబాద్ (సికింద్రాబాద్ కలుపుకొని) నగరంలో పోలీసు కమిషనర్ అనుమతిగాని, ఆయన డిప్యూటీ అనుమతిగాని తీసుకోనిదే జాతీయ రక్షణనిధి సహాయార్థం సాంస్కృతిక ప్రదర్శనలను ఏర్పాటు చేయరాదని ప్రభుత్వం నిశ్చయించింది. ఈ ప్రదర్శనలకు జారీచేసే టిక్కెట్లపై వారికి అనుమతి ఇచ్చిన అధికారి ముద్రవేసి ఉండాలి. ప్రదర్శన ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన అధికారవర్గం డిప్యూటీ చేసే అధికారి, మొత్తం రాబడిని పరిశీలిస్తారు. ప్రదర్శనకు వచ్చిన మొత్తం రాబడిలో ఖర్చుల నిమిత్తం 20 శాతం మించకుండా మినహాయింపును ఆ అధికారి సాధారణంగా అనుమ

వ్యాపార సరళి

కొత్తూరి సీతయ్య గుప్త
ఫోన్ : 4255

100 కి.మీ. లోగా 9 మీ. తూ.
గురువారం 31-1-1963

సన్న బియ్యం కొ:	60-00	81-00
సన్న బియ్యం పా:	60-00	75-00
దొడు బియ్యం	18-00	49-00
వరంగల్ సూపర్ వైన్	80-00	81-00
ముతక బి:		
అక్కుళ్ళు పా:	47-00	49-00
అక్కుళ్ళు 19 నెం బి:	50-00	54-00
24 నెం బి:	34-00	35-00
యం కె కె	62-00	63-00
కుసుమ బి	49-00	58-00
కుసుమ పా:		
ఢిల్లీ లోగాలు	62-00	63-00
కె 12 బి:	60-00	61-00
తెల్ల శొన్నలు	55-00	58-00
వస్త్రి " 2 రా:	80-00	85-00
వస్త్రి "	85-75	87-00
పసుపు	165-00	170-00
పెద్ద కందులు	47-00	50-00
ఎర్ర కందులు	42-00	44-00
పెసలు	42-00	48-00
మినుములు	61-00	66-00
సెనగలు	48-00	49-50
ఉలవలు	26-00	23-75
తెల్లం	44-00	54-00
మిర్చి	168-00	245-00
కొత్తచింతపండు	53-00	60-00
ఉల్లిగడ్డ	22-00	34-00
గోధుమలు బి:	30-00	72-00
మక్క గోధుమలు		
కుసుమలు	64-00	68-50
నువ్వులు	90-00	110-00
యిలాతి పలుకు	65-00	69-00
పెద్ద యిలాతి	85-00	96-00
ఆముదాలు	59-00	61-00
పత్తి గింజలు	34-50	35-50
మూనె	13-00	
పెద్ద కందిపప్పు	67-00	68-00
చిన్న కందిపప్పు	60-00	62-00
మినుప పప్పు	88-00	90-00
పెసర పప్పు	65-00	67-00
సెనగ పప్పు	51-00	61-00
పిరి సెనగ పప్పు	70-00	72-00
అంక పప్పు	47-00	50-00
ధనియాలు	43-00	57-25
ఇలాతి		

బొంబాయి మార్కెట్

బొంబాయి, జనవరి 31
ఫోన్ 5280
(బంగారు ధర తెలియవలసి వుంది.)

బులియన్ 3 మి రెడి	26-00

మూనె గింజలు రెడి

వేరుసెనగ పెద్దది	40-87
నిజాం	41-75
కోరమాండల్ రెడి	42-50

మూనె గింజలు [వాయిదా]

అనిశె పెద్దవి)	32-75
" చిన్నవి	31-50
ఆముదాలు (మద్రాసు)	32-00
" పెద్దవి	31-00
వేరుసెనగ మూనె	16-75
కొబ్బరి మూనె	31-25
అనిశె "	14-80
ఆముదం (మొదటి రకం)	14-60
" (రెండవ రకం)	13-40
పుదీన	112-00
హాదరసం	2425-00
కర్పూరం	16-00
లవంగాలు	315-00
మిరియాలు	135-00
రాగిముద్ద	542-00
సీసం	165-00
తగరం	244-00

మంత్రుల పర్యటనలు

రెవెన్యూశాఖా మంత్రి శ్రీ యన్ రామనర్సారెడ్డి ఫిబ్రవరి 5వ తేదీన ఉ 5 గంటలకు హైదరాబాదునుంచి బయలుదేరి మరిపెడకు వెళ్ళగు అక్కడ అళాయర్ పాలిటెక్నికల్ స్థలాన్ని పరిశీలించి అదే రోజు రాత్రి 9 గంటలకు పురుషోత్తమగూడెం మార్గంగా హైదరాబాదుకు తిరిగి వస్తారు

* * *

పవర్ చేపడిన కార్యక్రమం ప్రకారం ప్రణాళిక సంచాయతీరాజ్ శాఖల మంత్రి డాక్టరు యం. చెన్నారెడ్డి ఫిబ్రవరి 7న తేదీన ఉ 8 గంటలకు హైదరాబాదు నుంచి బయలుదేరి ముధోల్ కు వెళ్ళారు అదేరోజు సాయంత్రం, భోత్కేలలో పర్యటిస్తారు ఫిబ్రవరి 8వ తేదీన అదిలాబాదు పొన్నారి, ఉట్నూరులలో పర్యటించి, అదే రోజు రాత్రికి రాజధానికి తిరిగి వస్తారు

* * *

న్యాయ, సమాచార శాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఫిబ్రవరి 5వ తేదీన కాచీగూడా నుంచి బయలుదేరి దోర్నాచలం వెళ్ళారు. అక్కడ నుంచి అనంతపురం. కళ్యాణదుర్గం, హిందూపురంలో పర్యటించి ఫిబ్రవరి 10వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

అమెరికాకు వస్త్రాల ఎగుమతి సమస్యలు

వాషింగ్టన్, జనవరి 31 (రాయిటర్)

భారత పాకిస్తాన్ దేశాలతో సహా ఎనిమిది దేశాలకూ అమెరికాకూ మధ్య ఈ దేశాల నుండి అమెరికాకు ఎగుమతి అయ్యే నూలు వస్త్రాలను పరిమితం చేయడానికి సంభాషణలు సాగుతున్నాయని నిన్న ఇక్కడ వాణిజ్యశాఖ ప్రకటించింది

భారత పాకిస్తాన్ దేశాల నూలు వస్త్రాల వర్తకాన్ని గూర్చి అమెరికా చర్చ తీసికోనుట ఇదే ప్రథమమని ఈ సంభాషణల ద్వారా తెలుస్తున్నది

అమెరికన్ వినియోగదారులనికి అందచేసే నూలు వస్త్రాల దిగుమతులలోని 90 శాతాన్ని ప్రత్యేక ప్రమాణానికి తగించాలనిఅమెరికా సూచించిందని వాణిజ్య శాఖ తెలిపింది

గత అక్టోబరులో అమలులోనికి వచ్చిన 23 దేశాలు సంతకాలు చేసిన అంతర్జాతీయ దీర్ఘకాలిక నూలు వస్త్రాల ఒప్పందం ప్రకారం ఎగుమతులను చేస్తున్న దేశాల పై చర్యలు తీసికోవడం ప్రారంభించారని ఆ శాఖ తెలిపింది.

పదకొండు దేశాలతో నిరోధానికి సర్దుబాట్లు జరిగాయనీ మరో ఎనిమిది దేశాలతో సంభాషణలు సాగుతున్నాయని తెలుపుతున్నారు భారత పాకిస్తాన్ దేశాలతో పాటు కొమింటాంగ్ చైనా జపాన్ దక్షిణ కొరియా ఫిలిప్పీన్స్, పోలండు యుగోస్లేవియా దేశాలు కూడా ఉన్నాయి.

మదరాసు, జనవరి 31

దేవపానాల నిధులను ప్రణాళికా పథకాలు నిర్వహణకు మరలించే ప్రతిపాదన ఏదీ లేదని మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ యం భక్తవత్సలం చేడు అసెంబ్లీలో తెలియ చేసారు.

గడువుకు ముందుగానే టాంకుల ఉత్పత్తి: యుద్ధ నౌకల నిర్మాణానికి సన్నాహం

శ్రీ కె. రఘురామయ్య ప్రకటన

బెంగుళూరు, జనవరి 31 (పి. టి ఐ)

తొలుత నిర్ణయించినట్లుగా 1965లో కంటే ముందుగానే ప్రస్తుత అవాంతర పరిస్థితి దృష్ట్యా ఆవడి కర్మాగారంలో మొదటి టాంక్ నిర్మాణం పూర్తికాగలదని కేంద్ర రక్షణ సామగ్రుల ఉత్పత్తి శాఖా మంత్రి శ్రీ కె. రఘురామయ్య నిన్న ఇక్కడ ప్రకటించారు.

బొంబాయిలో మజగావ్ డాక్ లలో యుద్ధ నౌకలు ఫ్రిగేట్స్ నిర్మాణాన్ని చేపట్టడానికి కూడా ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ రఘురామయ్య అన్నారు.

అవాంతర పరిస్థితి ఏర్పడ వప్పటి నుంచి రక్షణ సామగ్రుల పరిశ్రమలలో కొన్ని సందర్భాలలో రెట్టింపు, మూడు రెట్లకు కూడా ఉత్పత్తి అధికమైనట్టు శ్రీ రఘురామయ్య అన్నారు.

సెమిఆటోమాటిక్ రైఫిల్స్ వివిధ రకాల ఆయుధాలు మందు సామాగ్రి ఉత్పత్తిని ప్రభుత్వం నెలకొల్పినట్టు ఆయన పేర్కొన్నారు.

అహోరాత్రాలు ఆయుధ కర్మాగారాలు పని చేస్తుండటంవల్ల నేటి అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి చేయడం సాధించగలమని ఆయన అన్నారు

ఆయుధోత్పత్తి కర్మాగారాలలో 1956-57 లో ఉత్పత్తి 14 కోట్ల రూపాయలు విలువకల సామాగ్రులు కాగా. 1961-62 లో 41 కోట్ల 88 లక్షల రూపాయలకు ఉత్పత్తి పెరిగిందని ఆయన అన్నారు. 1962-63 లో ఉత్పత్తిని 58 కోట్ల రూపాయలకు పెంచాలన్నదే లక్ష్యమని ఆయన వివరించారు

భారత జాతీయ రక్షణనిధికి ఓల్డ్ విక్ బృందం సహాయం

లండన్, జనవరి 30

భారత దేశంలో బ్రిస్టల్ ఓల్డ్ విక్ థియేటర్ నటులు నాటకాలను ప్రదర్శించనున్న సంగతి తెలిసినదే. అయిదు నగరాలలో నాటకాలను ప్రదర్శించనున్నారు. మొదటి రోజుఅయిదు నగరాలలో టికెట్లు అమ్మగా వచ్చే డబ్బును భారత జాతీయ రక్షణనిధికి విరాళంగా ఇస్తారు.

ఫిబ్రవరి 2న కలకత్తాలో ప్రారంభమవుతవి. ప్రదర్శనలు జార్జి బెర్నార్డ్ షా రచించిన నాటకలు "ఆమ్స్ అండ్ ది మాన్" ప్రదర్శిస్తారు.

ఫిబ్రవరి 15న ఢిల్లీలో ప్రారంభమవుతవి ప్రదర్శనలు బొంబాయిలో మార్చి 2న, హైదరాబాదులో మార్చి 15న, మద్రాస్ లో మార్చి 19న ప్రారంభమవుతవి.

బ్రస్సెల్స్ చర్చల వైఫల్యం స్వేచ్ఛా ప్రపంచానికే హానికరం: మాక్మిలన్ ప్రకటన

లండన్, జనవరి 31 (ఎ పి)

బ్రస్సెల్స్ చర్చలదుష్పరిణామమునకు యూరప్ కు, ప్రజా స్వామ్య రాజ్యాల కూటమి కంతటికి కూడా కీడే అని బ్రిటన్ ప్రధాని మాక్మిలన్ నిన్నరాత్రి టెలివిజన్ ప్రసారంలో ప్రకటించారు

ఉమ్మడి మార్కెట్ లో ప్రవేశానికై బ్రిటన్ సంప్రదింపుల వైఫల్యం గురించి మాక్మిలన్ 12 నిముషాల సేపు ప్రసంగించారు ఈ ప్రసంగాన్ని యూరప్ లో వివిధ టెలివిజన్ సంస్థలుకూడా ప్రసారం చేసినవి.

ఒక మహత్తరావకాశం చేయిజారిపోయింది దానిని మరుగుపరచడంకాని పల్చబ్బేటట్టు భావించడం నిష్ఫలమని ఆయన అన్నారు

అత్యంత నిర్మాణాత్మకమైన ఆకర్షణీయం, విమర్శనం అయినా ధ్యేయం కోసం బ్రస్సెల్స్ లో మనకు మనకుమిత్రులైనవారు "యత్నించాం"అని ఆయన అన్నారు,

ప్రసంగిస్తున్న సేపు ఒక్క సారైనా మాక్మిలన్ పెదవులపై చిరునగవు ఛాయ లైనా లేవు దృఢ సంకల్పం. మనోశాంతి న్యాయం సుస్పష్టంగా వ్యక్తమైనవి.

పశ్చిమ యూరప్ పురోగతిని నిరోధించడానికి డిగాల్ యత్నిస్తున్నట్టు మాక్మిలన్ ఆరోపించారు

ప్రెసిడెంట్ డిగాల్ అని పేరు పెట్టి చెప్పినప్పటికి ఫ్రాన్స్, అంటే ప్రస్తుతం అధికారాన్ని పాలిస్తున్న ప్రభుత్వంముందు మాపును కోల్పోయి గతావలోకనంలో ఉన్నది" అని మాక్మిలన్ అన్నారు.

ఫ్రాన్స్ వైఖరివల్లనే ఉమ్మడి మార్కెట్ తో బ్రిటన్ చర్చలు "భగ్నమైనవి" అని ఆయన అన్నారు.

"యూరప్ అంతటిపై నా ఒక జాతి పెత్తనం చేయగలదని వారు భావిస్తున్నట్టు కనిపిస్తుంది. అని మాక్మిలన్ అన్నారు ఆవైఖరిపట్ల తన తీవ్ర వ్యతిరేకతను ప్రస్ఫుటంగా పేర్కొంటూ "ప్రపంచంతోటి అమెరికాతోనూ గౌరవ ప్రదమైన సమానత్వంతోకూడిన మైత్రిని మనం నెరపాలి. అట్లాంటిక్ రక్షణ కూటమితో మనం దృఢమైన సంబంధాలను కలిగి ఉండటానికి అవే కారణం" అని ఆయన అన్నారు.

ఉమ్మడి మార్కెట్ తో బ్రిటన్ సంప్రదింపులు ప్రారంభించింది స్వేచ్ఛ యోజనం కోసం మాత్రమే కాదని ఆయన అన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు: "ఎన్నో శతాబ్దాలుగా నాగరికతకు యూరప్ పట్టుకొమ్మగా ఉంటూ వచ్చింది. పర్వ విషయాలు ఈయూరపీయ మంచి ప్రపంచ మంతటికీ వ్యాపించాయి అయినా కూడా గత 50 సంవత్సరాల కాలంలో ఇక్కడ పెక్కు తీవ్రమైన సంఘర్షణలు చెలరేగాయి.

"అలాంటి దుష్పరిణామాలు పునరావృతం కారాదని మనంకాంక్షిస్తున్నాం మనం యూరప్ కలిసి సమైక్యమై స్వేచ్ఛ ప్రగతివదికపై సంఘటితంగా దానిని రూపొందించి అలా ఆవిర్భవించిన మహత్తర బల, సంపదలను ప్రపంచ శ్రేయస్సుకు వినియోగపడేలా యత్నించాలి."

డిగాల్ వాయకత్వాన ఉన్న ఫ్రాన్స్ విధానాలు ఈ ఉదాత్త లక్ష్యానికి విరుద్ధమని కాదు నిర్వహిస్తున్నట్టు మాక్మిలన్ ప్రసంగంలో విదితమైనది.

"మనకు మన మిత్రులకు మధ్య ఏర్పడిన ప్రగాఢ విభేదాలను" ప్రస్తావిస్తూ తదితరులతో సఖ్యతా మైత్రులు లేకుండా కేవలం యూరప్ ఒంటరిగా మనగలదని ఫ్రాన్స్ భావించడం "తప్పిదమే"అని మాక్మిలన్ అన్నారు.

"అత్యంత భీకరమైన యుద్ధ జ్వాలలో చిక్కుకొని యూరప్ చిన్నాభిన్నం కావడం నా జీవితకాలంలోనే రెండు సార్లు చూచాను" అని ఆయన హెచ్చరించారు.

పోలారిస్ క్షిపణుల ఒప్పందానికి మాక్మిలన్ సమర్థన

కామన్స్‌సభ చర్చ

లండన్, జనవరి 31 (రాయిటర్)

ఏలాంటి వివాదంలో అయినా ఎదుటి పక్షానికి అణ్వస్త్రాలున్నాయన్న భయానికి లోనుగాకుండా స్వేచ్ఛగా యుక్తమని తోచినట్టు నిర్ణయాలు గైకొనగల స్థితిలో బ్రిటన్ ఉండటం సముచితం హర్షదాయకం అని ప్రధాని మాక్మిలన్ నిన్న ఇక్కడ అన్నారు.

అమెరికా ప్రెసిడెంటు కెన్నెడీతో తాను గత నెలలో కుదుర్చుకొన్న పోలారిస్ క్షిపణులఒప్పందంపై కామన్స్ సభలో చర్చను ప్రారంభిస్తూ మాక్మిలన్ పై విధంగా అన్నారు. ఈ ఒప్పందాన్ని ధృవీకరించవలసిందిగా కోయుతూ ప్రభుత్వపక్ష ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చ నేడుకూడా కొనసాగనున్నది.

"రక్షణ విధానాలలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వంపట్ల విశ్వాసంలేదని తెలిపే సవరణను లేబర్ పార్టీ నాయకుడు జార్జిబ్రౌన్ ప్రవేశపెడుతున్నారు.

నిజామాబాదులో ఆక్ట్రాయి పన్ను తిరిగి విధింపు

మున్సిపాలిటీకి 2 లక్షల అదనపు ఆదాయం

(స్వకీయ విలేఖరి)

నిజామాబాదు, జనవరి 31

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన కొత్త ఉత్తరవులను పురస్కరించుకొని పురపాలక సంఘంవారు ఫిబ్రవరి 15వ తేదీ నుండి నిజామాబాదు పట్టణములో ఆక్ట్రాయి (చుంగి) పునః ప్రారంభించుటకు తీర్మానించారు. దీనివల్ల మునిసిపాలిటీ పాలిమామ మూడు 2 లక్షల రూపాయిల అదనపు ఆదాయం కలుగుతుంది.

చైనా ఆవేశ అహంకారాలు శాంతికి ముప్పు చేటు

అమెరికా రక్షణ మంత్రి ప్రకటన

వాషింగ్టన్ జనవరి 31 (రాయిటర్)

రష్యా-చైనా విభేదాలవల్ల ప్రపంచ కమ్యూనిస్టు శిబిరం బహుశా శాశ్వతంగా చీలిపోయినదని అమెరికా రక్షణశాఖ మంత్రి రాబర్ట్ మాక్నమారా నిన్న ఇక్కడ అన్నారు.

చైనా రష్యా బలహీనమైన దేశమైనప్పటికి ఆవేశ అహంకారాలతో ఉన్నందున అత్యంతప్రమాద భరితమైనదని ఆయన అన్నారు.

లండన్, జనవరి 30 (రాయిటర్)

యూరప్ అమ్మడి మార్కెట్ రాజ్యాల బదిలీ సమావేశంలో నిన్న దౌత్యకమైన వాతావరణం చాలా విచారకరంగా ఉన్నదని బ్రిటిష్ ప్రతినిధి వర్గ నాయకుడు ఎడ్వర్డ్ హీత్ టెలివిజన్ ఇంటర్ వ్యూలో ప్రసంగిస్తూ గత రాత్రి ఇక్కడ అన్నారు.

సిరియాలో తిరిగి రాజకీయ ప్రతిష్టంభన

మంత్రివర్గంనుండి సోషలిస్ట్ సభ్యుల నిష్క్రమణ

డమాస్కస్, జనవరి 31

నిన్న రాత్రి సిరియా మంత్రివర్గ సమావేశంనుండి సోషలిస్టు సభ్యులు వాకౌట్ చేయడంతో సిరియాలో తిరిగి రాజకీయ ప్రతిష్టంభన ఏర్పడే ప్రమాదం ఉత్పన్నమైంది.

కర్నల్ నాసర్ అనుకూలురైన వారు పార్టీ శ్రేణులకు వ్యతిరేకంగా రేచ్చగొట్టిన సంఘర్షణలను అణచివేయడంలో ప్రధాని అతీ అజమ్ దృఢవైఖరి అవలంబించలేదని సోషలిస్ట్ సభ్యులను విమర్శించారు.

ఆ తరువాత ముగ్గురు సోషలిస్ట్ మంత్రులు మంత్రివర్గంనుండి రాజీనామా చేశారు

అంతకుముందు విద్యామంత్రి రషీద్ బర్మాడా సోషలిస్టువర్గంలో వచ్చిన పేచీల కారణంగా తానుకూడా మంత్రి పదవికి రాజీనామానిచ్చారు.

సంయుక్త సెలక్ట్ కమిటీ సమావేశం వాయిదా

హైదరాబాదు, జనవరి 31

1962 సంవత్సరపు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయం బిల్లుకు సంబంధించిన సంయుక్త సెలక్ట్ కమిటీ సమావేశం వాయిదా వేయబడింది. నిర్ణీత కార్యక్రమం ప్రకారం 1963 ఫిబ్రవరి 4వ తేదీ సోమవారం సాయంత్రం 3 గంటలకు యీ సమావేశం జరుగవలసివుంది.

ఇప్పుడు చూపబడుతోంది
ఇరవయ్యవ శతాబ్దపు వింత
హైదరాబాద్ వాసులకు మవర్లావకాశం
"టెలివిజన్"
హైదరాబాద్‌లోని అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలో
ఒక ప్రత్యేక ఆకర్షణ
టెలివిజన్ థియేటర్ ను సందర్శించండి : మరుపకండి.
(N.S.A.)

నేడే ఉదయం 11-30 గంటలకు
బ్రహ్మాండమైన విడుదల!
సర్వజనులకు వినోదాన్నిచ్చే అద్భుత చిత్రం
ఎల్ బి అడ్మిన్ సమర్పించు
* అస్సీ నస్సీ *

దర్శకత్వం ఋషికేష్ ముఖర్జీ | రచన ఇందర్ రాజ్ ఆనంద్ | సంగీతం శంకర్ జైకిషన్
తారాగణం : దేవ్ ఆనంద్. సాధనా. సంధ్యారాయ్ అన్వర్ నాజిర్ హుస్సేన్, ముక్రీ
బసంత్ హైదరాబాద్ * అజంతా సికిందరాబాద్
నేడు రేపు. ఆదివారం రోజూ రెండు థియేటర్లలో 4 ఆటలు:
11-30, 2-15, 7-30, 10-30
ఎడ్వాన్స్ బుకింగు బసంత్ టాకీసులో: పగలు 11 నుంచి 1-00 మధ్య, తిరిగి ఆటల సమయాలలోను; అజంతా టాకీసులో ఆటల సమయాలలోను గలదు.
హబీబ్ - కాంబేడ్
—అన్నపూర్ణా పిక్చర్స్ రిలీజ్—

ఆకాశవాణి

శనివారం
2-2-1963

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత 3-35 కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని 6-55 మా. ముఖావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రస్తుతాంశం 7-20 సంగీత శిక్షణ 7-30 బృందగానం 7-45 భక్తి సంగీత్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 విజయవాడవలె 9-00 ప్రసార సమాప్తి.

మ: 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి కిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి (విజయవాడనుండి కిలే) 1-30 లలిత్ సంగీత్ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాదు బి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ బి వలె 2-30 ప్రసార సమాప్తి.

3-30 బాలానందము పిల్లల కార్యక్రమము 4-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హిందీయ వార్తలు 6-20 ఉర్దూలో కదంబ కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 ఘజల్ 7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-30 ఉర్దూలో వార్తలు 7-45 అభిజ్ఞుల అభిప్రాయం 8-00 ప్రసంగం (ఉర్దూ) 8-10 విరామ సంగీతం 8-30 రేడియో మ్యూస్ 8ల్ 8-40 విరామ సంగీతం 8-45 వరిచయ పత్రం 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఢిల్లీ నుండి కిలే 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీ నుండి కిలే) 11-05 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ: 3-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (7120 కిలోసై)

3-00 హైదరాబాదు ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 11-40 హైదరాబాద్ ఎ వలె 12-10 వయొలిన్ నిలయ విద్యాసుడు 12-30 హైదరాబాద్ ఎ వలె 2-00 వాతావరణ సూచన, 2-30 ప్రసార సమాప్తి.

3-30 హైదరాబాద్ ఎ వలె 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ప్రసంగం (విజయవాడ నుండి కిలే) 7-45 హైదరాబాద్ ఎ వలె 8-00 భాదస్వరం 8-15 హైదరాబాద్ ఎ వలె 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం 3-35 ప్రసార విశేషాలు 3-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 నేటి విశేషం 7-20 సంగీత శిక్షణ 7-30 ఎమ్. వి. రమణమూర్తి 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వి. ఎల్. జానకిరామ్: వీణ 9-00 వార్తా వ్యాఖ్యలు 9-05 ప్రసార సమాప్తి.

మ: 11-30 రాష్ట్రగానం 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 గీత మంజరి 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి కిలే) 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమం 1-30 విశ్వవిద్యాలయాలకు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. 3-00 ప్రసార సమాప్తి.

సా: 3-00 సాధిక ప్రకటనలు 6-05 హిందీయ వార్తలు 3-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రసంగం 7-40 విరామ సంగీతం 7-45 అభిజ్ఞుల అభిప్రాయం 8-00 ఫిల్మ్ సంగీతం 8-15 ఉభయ కుశలోపరి శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-40 లలిత సంగీతం 8-45 హైదరాబాద్ ఎ వలె 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఇండియా అండ్ ది డిస్కగన్ 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీ నుండి కిలే) 11-05 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సరిహద్దు వివాదం

ఆఫ్రేషియన్ మహాసభ ఎజెండాలో చేర్చలేదట

కైరో, జనవరి 31

వచ్చే నెల 4వ తేదీన టాంగానీకాలో జరుగనున్న ఆఫ్రేషియన్ మహాసభలో ఇండియా-చైనా సరిహద్దు వివాదంవంటి వివాదగ్రస్తమైన విషయాలపై సాధ్యమైనంతవరకు చర్చ జరవకుండా ఉండాలని సభ్యులు నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

కైరోలోని ఆఫ్రేషియన్ కార్యాలయం అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ మూర్సినదవిద్దీన్ తనవిషయాన్ని తెలిపారు.

నేడే తెరువబడుతున్నది
మీరు ఎంతోకాలంనుంచి ఎదురుచూస్తున్న
డీలక్స్ రెస్టారెంటు - బార్
(ఆంధ్రప్రదేశ్ రాజధానీ నగర మధ్యన ఉన్నది)
* త్రీ-ఏసెస్ *
* అధునాతనమైన అలంకరణలు * హాయిని గొలిపే ఫర్నిచరు * అద్భుతమైన సదుపాయాలు * మర్యాదతో కూడిన ఆతిథ్యం
* కాంటినెంటల్-తందూరీ-మొగలాయి పదార్థాలు * బహిరంగ ఉద్యానవనం * విందులు, వినోదాలకు ప్రత్యేక లాన్
సమర్థవంతమైన మేనేజిమెంటు
3 ACES
రెస్టారెంట్ అండ్ బార్
విక్కాజీ హోటల్ ఆవరణలో - ఆబిద్ రోడ్. హైదరాబాద్

4వ దిగ్విజయ సంయుక్తవారం :
ప్రసాద్ ప్రొడక్షన్స్ మద్రాసు వారి
హమ్ రహా
నిర్మాత ప్రసాద్ | దర్శకత్వం టి. ప్రకాశరావు | సంగీతం శంకర్ జైకిషన్
నటీనటులు : రాజేంద్రకుమార్. ఆమున మహమూద్ రాజేంద్రనాథ్
శుభశోభన, శశికళ
అశోక్ - హైదరాబాద్ కొత్త ఫర్నిచరులో - పునర్నిర్మించబడింది.
అంజలి - సికిందరాబాద్ కొత్తగా నిర్మించబడింది.
ఆటల సమయాలు : 2-30, 7-30, 10-30
అంజలి థియేటరులో స్త్రీలకు ప్రత్యేక స్థలం ఉన్నది.
ఫోను : 74315

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastri.